RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440



తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 13 పేజీలు: 08 శుక్రవారం 27 జూన్ 2025


# గంజాయి, డ్రగ్స్‌పై యుద్ధం




ప్రజా గొంతుక డెస్క్ గంజాయి పెంచినా, విక్రయించినా వదలిపెట్టేది లేదని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.ఈ రోజు గంజాయి, డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటిస్తున్నామన్నారు. ఎవరు అడ్డొచ్చినా తొక్కుకుంటూ వెళ్లి డ్రగ్స్ నియంత్రిస్తామని చెప్పారు. గంజాయి, డ్రగ్స్‌పై 1972కి సమాచారం ఇవ్వాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తే వారి అస్తులు సైతం జప్తు చేస్తామని చంద్రబాబు హెచ్చరించారు. విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, రాష్ట్రంలో స్కూల్స్, కాలేజీల్లో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేశామని చంద్రబాబు చెప్పారు. డ్రగ్స్ ను నిర్మూలించేందుకు ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గంజాయి బ్యాచ్‌కు సహకరించే వారిని ఏం చేయాలో తనకు తెలుసన్నారు.రాజకీయాలంటే తమాషా కాదని, గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిక్షం కూడా ముందుకు రావాలని కోరారు. గత ప్రభుత్వం హయాంలో గంజాయికి కేంద్రంగా విశాఖ ఏజెన్సీని మార్చారని తెలిపారు. డ్రగ్స్‌కు బానిసలైన వారు ప్రమాదకరంగా మారుతున్నారన్నారు. పసిపిల్లలపైనా అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని చంద్రబాబు మండిపడ్డారు.



# రాజ్యాంగమే సుప్రీం..

ప్రజా గొంతుక డెస్క్ జస్టిస్ గవాయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, రాజ్యాంగాన్ని సవరించేందుకు మాత్రమే పార్లమెంట్ కు అధికారాలు ఉనాయని... రాజ్యాంగం ప్రాథమిక రూపాన్ని మాత్రం మార్చేందుకు అధికారం లేదని స్పష్టం చేశారు.భారత ప్రజాస్వామ్యంలో శాసన (పార్లమెట్-అసెంబ్లీ), న్యాయ (కోర్టులు), కార్యనిర్వాహక (అధికార) వ్యవస్థలు ఉండగా.. నాలుగో వ్యవస్థగా మీడియాను పేర్కొంటారు. మొదటి మూడు వ్యవస్థలలో ఏది అత్యున్నతం అనే చర్చ తరచూ వస్తున్న సంగతిని జస్టిస్ గవాయ్ ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే పార్లమెంటే అత్యున్నతం అని చాలామంది అంటారని.. రాజ్యాంగమే అత్యున్నతం అని, మిగతా మూడు విభాగాలు దానికిందనే పనిచేస్తాయని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు.

# స్కూళ్లు, కాలేజీ లకు సిఎంవార్నింగ్



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ అంటే ఉద్యమాలు, పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడింది. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం" అని అన్నారు.రాష్ట్రంలోని పలు కాళాశాలలు, పాఠశాలల ముందు ఉండే కిరాణా షాపుల్లో గంజాయి చాక్లెట్లు అమ్ముతున్నారని%ొ% స్కూళ్లు, కాలేజీల్లో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే యాజమాన్యాలే బాధ్యత వహించాల్సి ఉంటుందని సిఎం చెప్పారు. ఏ స్కూల్, కాలేజీలో డ్రగ్స్, గంజాయి దొరికినా.. యాజమాన్యంపైనా కేసులు పెడతామని, వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫీజులు తీసుకోవడమే కాదు.. విద్యార్థులు ఏం చేస్తున్నారో చూసే బాధ్యత కూడా మీదేనని సిఎం రేవంత్ అన్నారు.




# డ్రగ్స్ నియంత్రణకు ఈగల్

ప్రజా గొంతుక డెస్క్ డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారురాష్ట్రంలో డ్రగ్స్ కార్యకలాపాలను ఈగల్ నిశితంగా గమనిస్తుందన్నారు. శిక్షణ పొందిన ఈగల్ ఫోర్స్ జల్లెడ పడుతుందన్నారు. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసంప్రజా ప్రభుత్వంతో ప్రతి ఒక్కరూ కలిసి నడవాలని ఆయన పిలుపునిచ్చారు.నేటి యువత డ్రగ్స్, గంజాయికి జీవితాలను చిద్రం చేసుకుంటున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. , మత్తు పదార్థాలకు యువత ఎక్కువగా బానిస అవుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్థల్లో మత్తు పదార్థాలకు అలవాటవుతున్నారని, ఒకవేళ అలా జరిగితే ఆయా విద్యాసంస్థల లైసెన్స్ రద్దు చేస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్ న్యూస్



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్ న్యూస్ చెప్పింది. సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేసింది.గత ప్రభుత్వ హయం నుంచి బకాయిలు ఉన్న వాటిని క్లియర్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. బోనాలు పండుగ ప్రారంభం వేళ ఉద్యోగులు.. పెన్షనర్ల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. దీంతో, ఉద్యోగులు.. పెన్షనర్లకు ఊరట లభించనుంది.తెలంగాణ ప్రభుత్వం చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిలను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పెండింగ్‌లో ఉన్న రూ. 180.30 కోట్ల మేర మెడికల్ బకాయిలను క్లియర్ చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు

# వచ్చే 4రోజులు భారీ వర్షాలు



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు చురుకుగా మారడంతోపాటు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా బుధవారం భారీ వర్షాలు కురిశాయని భారత వాతావరణశాఖ గురువారం ఒక ప్రకటన తెలిపింది.తెలంగాణలో రానున్న మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం కారణంగా ఆయా జిల్లాల్లో భారీ వర్షాలు నమోదవుతాయని తెలిపింది. అలాగే ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని పేర్కొంది.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి



ప్రజా గొంతుక డెస్క్ 'డబుల్ ఇంజిన్ సర్కార్' కేవలం పదం కాదని, డబుల్ పవర్ ఉంటేనే ప్రాజెక్టులు వేగంగా పూర్తవుతాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 27 జూన్ 2025

## ప్రతి గ్రామ సచివాలయానికి రెగ్యులర్ కార్యదర్శులను నియమించాలి..!

మర్రిగూడ మండల టిడిపి అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ డిమాండ్.



.గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు స్వచ్ఛమైనపరిపాలన అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఎంతైనా ఉందని మర్రిగూడ మండల టిడిపి అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ ప్రభుత్వానికి ఒక ప్రకటనలోడిమాండ్ చేశారు. ప్రజలకు ఉన్నత సేవలు అందించాలంటే ప్రతి గ్రామ సచివాలయానికి సర్పంచికి మరియు పాలక మండలి తో ప్రజలకు అందుబాటులో ఉండేలాఖాళీగా ఉన్న కార్యదర్శి పోస్ట్ రెగ్యులర్ గా నియమించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మాస్థానిక ఎమ్మెల్యే శ్రద్ధ వహించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన గుర్తు చేశారు.కానీ అధికారంలోకి వచ్చిన ప్రతి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా అభివృద్ధికి నోచుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని దోమల వెంకన్న యాదవ్ ఆరోపించారు.నిదర్శనంగా నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం అతి పెద్ద గ్రామపంచాయతీ దామర భీమనపల్లి సుమారు 3 వేల జనాభా అయినా ప్రభుత్వం తాత్కాలిక కార్యదర్శులను నియమించి. మొక్కుబడిగా కార్యం వెళ్ళ తీసుకుంటున్నారు .ఈ నిర్ణయంతో గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



## శ్రీశైల మల్లన్న దర్శనం చేసుకున్న శ్రీ దుర్గా మాత రియల్ ఎస్టేట్ సభ్యులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 26:

మెదక్ జిల్లా.తూప్రాన్ పట్టణ శ్రీ దుర్గా మాత రియల్ ఎస్టేట్ వ్యాపారులు గురువారం ఉదయం శ్రీశైలం లోని దివ్య భవ్య మహిమాన్విత పుణ్య క్షేత్రం అయిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున ఆలయం లో స్పర్శ దర్శనం చేసుకున్న అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ రావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దగ్గర ఉండి ప్రత్యేక పూజలు చేయించి అత్యంత ప్రామాణికమైన శ్రీశైల మల్లన్న స్పర్శ దర్శనం చేయించి ఆలయ సంప్రదాయ పద్ధతిలో అభిషేకం హారతి అర్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో తూప్రాన్ మున్సిపల్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ లయన్ కుమ్మరి రమేష్, లయన్ గరిగే నర్సింగ్ రావు,తాటి విశ్వం,వడియారం నరసింహులు.ఈఓ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్ బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరంఉత్తరాయనం గ్రీష్మ ఋతువు ఆషాఢ మాసం శుక్ల పక్షం రోజు బృహస్పతివాసరే ఆర్ద్ర నక్షత్రం అమృతకాలం రాహుకాలంలో స్పర్శ దర్శనం చేసుకోవడం వలన వ్యాపార వృద్ధి చెంది దినదిన అభివృద్ధి చెందుతామని తెలిపారు. సూర్యోదయం కంటే ముందు మల్లన్న దర్శనం ఎంతో మేలు చేసే గొప్ప శుభ ఫలితాలను ఇస్తుంది అని అన్నారు. సర్వేజనా సుఖినో భవంతు శుభమస్తు అని వేదపండితులు ఆశీర్వచన ఇచ్చారని తెలిపారు.గోమాతను పూజించండి గోమాతను సంరక్షించండి, అదే మన కర్తవ్యం అని తెలిపారు.



## కాలనీవాసుల నీటి సమస్యను తీర్చిన మాజీ వార్డ్ మెంబర్.

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసుగారి శ్రీనివాస్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 26:

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని12వ వార్డు కాలనీవాసులకు నీళ్లు సరిగ్గా రాక ఇబ్బందులు పడుతున్నారని గమనించిన మాజీ వార్డ్ మెంబర్ ఇసుగారి శ్రీనివాస్ తన సొంత నిధుల నుండి 20,000 వేల రూపాయలు తో కొత్త బోర్ మోటర్ బిగించారు.కాలనీవాసుల నీటి సమస్యలు తీర్చారు,ఇసుగారి శ్రీనివాస్ ఉదార స్వభావానికి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా,కాలనీ వాసులు అభినందించారు,ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల గణేష్, మైనార్టీ నాయకులు దావూద్ భాయ్,వర్రె మల్లేష్, ఇసుగారి అరుణ్,కాలనీ వాసులు వజ్జ శ్రీను,ఇసుగారి భూమేష్,భిక్షపతి,వెంకటేష్ ,మధు,కమలయ్య గారి వెంకటేష్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్, ఈసారపు రాజుగౌడ్,మెతుకు మల్లేష్, ఆంజనేయులు,ఆనందరావు, సోనూ ,మాస ఆంజనేయులు,సద్దం తదితరులు పాల్గొన్నారు.

## మేల్కొండి..మత్తుకు బానిస కావద్దు

– మాదకద్రవ్యాల నిర్మూలనలో మేము సైతం అని పాల్గొన్న విద్యార్థులు
ప్రజా గొంతుక న్యూస్ రాయికల్






వినోదం కోసం డగ్స్ కి బానిస అయితే భవిష్యత్తు లేదని మేల్కొండి మత్తుకు బానిస కావద్దు అంటూ మండలంలోని రామాజీపేట గ్రామ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల విద్యార్థులు మాదకద్రవ్యాల నిర్మూలనకు నినాదలిస్తూ. గ్రామంలోని పురవీధుల గుండా గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించి గ్రామ హనుమాన్ దేవాలయం వద్ద మానవహారంగా ఏర్పడి మాదకద్రవ్యాలను సేవిస్తే శరీరక, మానసిక అనారోగ్యానికి గురవుతారని యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు మేము సైతం పాటుపడుతామని పాఠశాల విద్యార్థులు నినదించడాన్ని గ్రామ ప్రజలు, అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో,ఇరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ స్నేహలత ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం రమేష్ విజయ్ కుమార్ రమ కిరణ్ జ్యోతి యశోద రమేష్, నరేష్, సుమలత, పద్మ, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. ప్రముఖ సంఘ సేవకులు చింతల కరుణాకర్ రెడ్డి. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 26:

మెదక్ జిల్లా. శివంపేట మండలం,కొంతన్ పల్లి గ్రామానికి చెందిన కుల్ల లక్ష్మి కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం సాయంత్రం మృతి చెందడం జరిగింది. ఈ విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పి వారికి కుటుంబానికి తన సొంత నిధుల నుండి ఆర్థిక సాయం 5,000 వేల రూపాయలు అందజేయడం జరిగింది. సీకేర్ యువసేన సభ్యులు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



## పాఠశాల విద్యార్థుల చదువుకు ప్రోత్సాహం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 26:

మెదక్ జిల్లా.శివంపేట మండల పరిధిలోని సీతారాం తాండా కాలేరాం తాండా, జగ్యతాండ గ్రామ పంచాయితీ ప్రైమరీ స్కూల్ లో గురువారం బాణోత్ తిమోతి పాస్టర్, శారద కుటుంబ సభ్యులు బడి పిల్లలందరికీ లాంగ్ నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్, షార్ప్నర్, ఏరాజర్ అందించడం జరిగింది. బాణోత్ తిమోతి మాట్లాడుతూ ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. పిల్లలందరూ పాఠశాలకు తప్పని సరిగా హాజరు కావాలని వారు అన్నారు.నోట్ బుక్స్ అందించడానికి ముఖ్య కారకులు కాట్రోత్ రాజేందర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య పాత్ర పోషించడం జరిగిందని వారు అన్నారు. పాస్టర్ తిమోతి యెహోవా ఇదే మినిస్ట్రీస్ తరపున ఈయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కార్యదర్శి నాగరాజు, విఠల్, లాల్ సింగ్, నగేష్, కబీర్ దాస్, రాజు, గోపాల్, రమేష్, రాజేందర్, రాంకు, పూర్ణ, భూలి, శివుల, కొమి, మంగ్లి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన నరేంద్ర మోడీ.

అని కొనియాడిన రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు వెంకన్న గారి కొండల్ రావు.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 26:



కోహినూరు వజ్రాన్ని కోల్పోయిన తర్వాత బాధపడే వెధవలం మనం అందుకే చెబుతున్నా తల్లి పాలు తాగినవాళ్ళు ఎవరైనా సరే వచ్చి కాశ్మీర్ లాల్ చౌక్ లో భారత జెండా ఎగరేయండి అని టెర్రరిస్టులు అంటేవెంటనే వెళ్ళి ఎగరేసి వచ్చాడు. అప్పుడు అతనికి వయసు 42 సంవత్సరాలు మోడీని చంపేస్తాం అని ఖలిస్తానీ ఉగ్రవాదులు పబ్లిక్ గా కెనడాలో ప్లకార్డులు ప్రదర్శిస్తుంటే,వెంటనే కెనడాలో వున్నాడు.ఇప్పుడు అతనికి 74 ఏళ్ల వయస్సులో హుషార్ లో అతనితో పోటీ పడటానికిఎవరైనా ప్రయత్నించి చూడండి.అతను సినిమా నటుడిలా తన గ్లామర్ కాపాడుకోవడానికి ప్రయత్నించిన వ్యక్తి కాదు,ఎండనక, వాననక తన శరీరాన్ని కష్టపెట్టిన వాడు.రాచరికపు భోగాలనుండి వచ్చిన గత చరిత్ర కాదు.చిన్న చాయ్ దుకాణం నడిపే కుటుంబ నేపథ్యం మాత్రమే,ప్రపంచ దేశాలూ ఇప్పుడు అతని దౌత్యాన్ని గౌరవిస్తున్నాయి.పోనీ సైన్యంలో పని చేసిన అనుభవమా,అదీ లేదు.అణుబాంబు ఉందని అరవై ఏళ్ళు భయపెట్టిన పక్క దేశాన్ని,నీళ్ళు కట్టేసి నిముషంలో పడుకోబెట్టాడు.అగ్రరాజ్యపు అహంకారికి ఆపరేషన్ సింధూర్ అనే వేట కొనసాగుతూనే ఉంటుందని ఇప్పుడే చెప్పాడు .అతని పని తీరుతో పోటీ పడటానికి ప్రయత్నించి చూడండిదేశ ప్రజలు మీకే పట్టం గడతారు.ఒక్కటి గుర్తుంచుకోండి.మోడీ ఓడాలంటే మోడీ ను మించిన వాడై వుండాలి. అని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కౌన్సిల్ సభ్యులు వెంకన్న గారి కొండలరావు అన్నారు. భారత దేశ ప్రధాన మంత్రులలో ఒకరైనటువంటి మోడీ దేశ సేవ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నా అనడంలో ఇలాంటి సందేహం లేదని తెలిపారు. భారతదేశం సుభిక్షంగా, ఎలాంటి అల్లర్లు, జరగకుండా, అలాగే కరోనా సమయంలో భారతదేశ ప్రజలకు కరోనా వ్యాక్సిన్ ఉచితంగా ఇచ్చి భారతదేశ ప్రజలను కాపాడిన గొప్ప వ్యక్తి నరేంద్ర మోడీ అని కొండల్ రావు అన్నారు. గల్లి నుంచి ఢిల్లీ వరకు భారతీయ జనతా పార్టీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా మేమున్నాం అంటూ ముందుకు వచ్చిన "సనాతన హిందూ సేవా సమితి టీమ్"

ప్రజాగొంతుకా న్యూస్ // (ఏలూరి బాలకృష్ణ) ::26 జూన్




దూల్మిట్ట మండలం దుబ్బతండ గ్రామం లో జాటోత్ చందు వయసు (55) అను వ్యక్తి, అవసరం నిమిత్తం అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లించలేక, ఆర్థికంగా ఇబ్బందులకు గురై మనస్తాపం తో మరణించడం జరిగింది, మృతునికి కుమారుడు రాజు వయసు (23) ఉన్నాడు ఇతనికి బార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు, ఇట్టి విషయం తెలుసుకున్న లిసనాతన హిందూ సేవా సమితి" టీమ్ అధ్యక్షుడు తాళ్లపల్లి నాగేష్, మరియు టీమ్ సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుడి కుమారుడికి చిన్న వయస్సులోనే బరువు బాధ్యతలు అతని పై పడటం గ్రహించి, వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, వారి కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందించడం జరిగింది, కుటుంబానికి ఎప్పుడైనా సరే ఆపదలో అండగా మేము ఉన్నామని ధైర్యాన్ని ఇచ్చారు, అనంతరం టీమ్ అధ్యక్షుడు తాళ్ళపల్లి నాగేష్ మాట్లాడుతూ, గ్రామంలో ఆర్థిక పరిస్థితి బాగాలేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయి, అటువంటి కుటుంబాలకు ఏ ఆపద వచ్చినా ప్రతి కుటుంబానికి మా టీమ్ రెండు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులు ఆర్థిక సహాయంగా అందిస్తామని అన్నారు, ఈ కార్యక్రమం లో పాల్త్య రమేష్, మాలత్ రవి, భానోత్ సీతారాం, మంద శ్రీను, జాటోత్ భాస్కర్, సుమన్ మోతిరాం మల్లేష్ ,మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కొంతన్ పల్లిలో ఆర్థిక సహాయం

## అందజేసిన చింతలవెంకటరామిరెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 26:

మెదక్ జిల్లా.శివంపేట మండలం,కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన కుల్ల లక్ష్మి కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న మరణించడం జరిగింది.గ్రామస్తులు ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రజా ఆపద్బాంధవుడు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వారి కుటుంబానికి అక్షరాల 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుల వెంకటేష్, కుల్ల సత్యం, కుల్ల రవి, బ్యాగరి నాగరాజ్, కుల్ల రవి, జంగారాయి శ్రీకాంత్ గ్రామ ప్రజలు తదితరులు ఉండడం జరిగింది.



# ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఉన్న తాళ్లసింగారం గ్రామంలో ఉన్న ఒకటో వార్డు లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు జంపాల కవిత కృష్ణ ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కృష్ణ గ్రామ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఊదరి నరసింహా మాజీ ఎంపీటీసీ మండారి మార్కు సర్పెల్లి మారయ్య సుక్క నరసింహ సర్పెల్లి నరసింహ స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ విజయశాంతిని కలిసిన

## ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు

ప్రజా గొంతుక హైదరాబాద్



ఇటీవల శాసన మండలి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన సిని నటి ఎమ్మెల్సీ విజయశాంతి ని కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకేతో శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ లీడర్స్ గా కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని సూచించారు.ఏవైనా సమస్యలుంటె తనని సంప్రదించాలని ప్రభుత్వం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కార్మికులకు, పేద ప్రజలకు అండగా ఉంటుంది అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు కుతాడి కృష్ణా, ఆఫీస్ కోర్డినేటర్ కే.సురేష్, జాయింట్ సెక్రెటరీస్ నాగార్జున, యస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# విశ్వేశ్వరయ్య మెమోరియల్

## హై స్కూల్ నందు...

-విద్యార్థులకు అబాకాస్ మెటీరియల్ పంపిణీ,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 26 ప్రజా (గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని తేదీ 26. 6. 2025 గురువారం 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు అబాకస్ మెటీరియల్, 6వ నుండి 9వ తరగతి విద్యార్థులకు ఐఐటి (మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ) %ఢ% వేదిక్ మ్యాథ్స్ కిట్స్ మరియు మెటీరియల్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పి. సాయి బాబా , గంజ్ మర్చ%శీ%ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్.మహేశ్వర్ రెడ్డి మరియు పాఠశాల విద్యా కమిటీ చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల చైర్మన్ పి .సాయి బాబా మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఈ మెటీరియల్ లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి భవిష్యత్తు పోటీపరీక్షల యందు మంచి మార్కులు సాధించడానికి ప్రయత్నం చేయాలని వారి ప్రసంగంలో అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పి. సాయి బాబా, గద్వాల న్యూ గంజ్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్. మహేశ్వర్ రెడ్డి మరియు గంజ్ కమిటీ సభ్యులు, వైస్ చైర్మన్ బి. జయప్రకాష్ , ప్రధాన కార్యదర్శి జి.విజయ మోహన్ , కోశాధికారి శ్రీ కే. తారనాథ్ , డైరెక్టర్స్ వి. నరసింహులు , కె. రాముడు , యన్. భాస్కర్, శ్రీ యన్. రామాంజనేయులు , మరియు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి భారతి ఫడ్నిస్ , ప్రధానోపాధ్యాయులు ఈ. కిషోర్కుమార్,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో పూర్తయిన వాటికే

# కొత్తగా మంత్రి శిలాఫలకాలు వేస్తున్నారు

# ప్రజలు అన్ని గమనిస్తున్నారు

బి ర్ ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్
ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్




మంచిర్యాల జిల్లా గురువారం రామకృష్ణాపూర్ బి ర్ ఎస్ కార్యాలయంలో చెన్నూరు నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ మీడియా సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పై నిన్న జరిగిన పట్టణ అభివృద్ధిపై మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీలో 14 వ వార్డు పోచమ్మ బస్తీలో గతంలో బి ర్ ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం ద్వారా పట్టణ ప్రగతి నిధుల నుండి 7 లక్షల నిధులను ఓపెన్ జిమ్ కు మరియు 6 లక్షల నిధులు చిల్డ్రన్ ప్లే ఈక్విప్మెంట్ నిర్మాణం కొరకు కేటాయించడం జరిగింది.గత 6 నెలల క్రితం 14వ వార్డులో ఓపెన్ జిమ్ బస్తీ వాసుల సమక్షంలో ప్రారంభించుకోవడం జరిగింది. అలాగే 2 నెలల క్రితం చిల్డ్రన్స్ ప్లే ఈక్విప్మెంట్ ని నిర్మించడం జరిగింది. డీఎంఎఫ్టి నిధుల నుండి సలిగంటి శ్రీనివాస్ ఇంటి నుండి మాచర్ల గట్టయ్య ఇంటి వరకు 4 లక్షల 40 వేల రూపాయలతో 2 నెలల క్రితం సిసి రోడ్డు వేయడం జరిగినది. ఇట్టి పనులన్నీ పూర్తి అయ్యి గత కొన్ని నెలల నుండి బస్తీ వాసులు అందరూ వినియోగించుకుంటున్నారు. బుధవారం రోజున కార్మిక శాఖ మంత్రి వివేక్ మీరు నిన్న కొత్తగా ప్రారంభించిన పనులు కేవలం 2 లక్షల ముప్పయి వేల రూపాయల నిధులతో మరియు 2 లక్షల తొంబయి తొమ్మిది వేల రూపాయల నిధులతో సీసీ డ్రైనేజీ పనులను ప్రారంభించారు.ఈ యొక్క నిధులు కూడా గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ%శీ%లో మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం ద్వారా కేటాయించిన డి ఎం ఎస్ టి నిధులు మాత్రమే కానీ మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మీరు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మున్సిపాలిటీకి నిధులను తీసుకురాకుండా గత ప్రభుత్వం తీసుకొచ్చిన నిధులకు మీరు శిలాఫలకాలు ఏర్పాటు చేసుకొని చేసే హార్భాటాలను ప్రజలు గమనిస్తున్నారని స్థానిక 14 వ వార్డు కౌన్సిలర్ గతంలో 5 సంవత్సరాలు వార్డ్ మెంబర్ గా 5 సంవత్సరాలు కౌన్సిలర్ గా ఉంటూ 14 వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ప్రజల మన్నలను పొందినారు. ఇప్పటికైనా మంత్రి వివేక్ మున్సిపాలిటీ అభివృద్ధికి చిత్తశుద్ధితో ప్రత్యేక నిధులను తీసుకువచ్చి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని, అధికారం కోసం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని ముఖ్యంగా దేశానికి అన్నం పెట్టే రైతులకు రైతు భరోసా ద్వారా ఎకరాకు 15 వేల రూపాయలను ఇస్తానని చెప్పి అధిక అధికారంలోకి వచ్చాక 15 వేల నుంచి 12000 గా చేసి రెండు దఫాలుగా రైతులను దగా చేసి రైతు భరోసాను ఎగ్గొట్టి తెలంగాణ రైతాంగాన్ని మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రాజా రమేష్ , బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంబగోని సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్, బడికల సంపత్,గడ్డం రాజు,పోగుల మల్లయ్య,రేవెల్లి ఓదెలు,జిలకర మహేష్, అలుగుల సత్తయ్య, ఎల్లబెల్లి మూర్తి, కొండ కుమార్, యువ నాయకులు రామిడి లక్ష్మీకాంత్,గాజుల చంద్రకిరణ్,వేనంక శ్రీనివాస్,నందిపేట సదానందం, పైతారి ఓదెలు, కల్వల సతీష్,శివ,మణి తదితరులు పాల్గొన్నారు.



# వీడిన సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసు

8 మంది నిందితులు అరెస్టు కారు, 2-ఎరుకలి కొడవల్లు,1 కత్తి, రూ 1,20,000 రూపాయల నగదు స్వాధీనం 10 మొబైల్ పోన్ లు, జీపీఎస్ ట్రాకర్ స్వాధీనం
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి/ప్రజా గొంతుక/జూన్ 26

తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన నవ వరుడు తేజేశ్వర్ హత్య కేసు ను జోగుళాంబ గద్వాల జిల్లా పోలీసులు చేధించారు. తన అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని కట్టుకున్న భార్య ఐశ్వర్య, ప్రియుడు తిరుమల్ రావు కలిసి తేజేశ్వర్ ను సుఫారీ గ్యాంగ్ తో మర్డర్ చేయించినట్లు పోలీసులు దర్యాప్తులో తేలింది. దీంతో 8మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు.




# జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

సిఐటియు వలిగొండ జూన్ 26 ప్రజా గొంతుక ప్రతినిధి

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన.నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని జూలై 9న జరిగే దేశవ్యాప్త.సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ పిలుపునిచ్చారు.ఆయన గురువారం వలిగొండ ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం బ్రిటిష్ కాలం నాడు కార్మికుల తాను ప్రాణాలు అర్పించి.పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరణ పేరుతో మారుస్తూ కార్మికుల గొంతు కోసే నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చిందని వీటి వలన కార్మికుల శ్రమకు తగ్గ వేతనం అడిగే హక్కును కోల్పోతున్నారని వారన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు కొండే నరసింహ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవెల్లి ఎల్లమయ్య మండల నాయకులు మధు లింగస్వామి స్వామి లలిత రేణుక శ్రీను సత్తయ్య రాములు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# సోషలిస్ట్ రిపబ్లికన్ ఆధ్వర్యంలో

## సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ కి సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

రామకృష్ణాపూర్ గురువారం సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మన్ ను ఎస్ ఆర్ ఏ కార్యాలయంలో శాలువా కప్పి, మొక్కను అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు తన స్వీయ చిత్ర పట్టాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె మాట్లాడుతూ. భారత కమ్యూనిస్టు పార్టీ రామడుగు లక్ష్మణ్ ను రెండోసారి జిల్లా కార్యదర్శి గా ఏకగ్రీవ ఎంపికపై హర్షం వ్యకం చేశారు.కార్యక్రమం లో అసోసియేషన్ సభ్యులు వేల్పుల వెంకటస్వామి, రమేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 27 జూన్ 2025

# వ్యక్తిగత పరిశుభ్రత ప్రాధాన్యత నివ్వాలి-ఇంచార్జిప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి/ప్రజా గొంతుక/జూన్ 26



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు నేడు హ్యాండ్ వాష్ పై అవగాహన కార్యక్రమం ఎ.ఎన్.ఎం.సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత ప్రాధాన్యత నివ్వాలని, వ్యక్తిగత పరిశుభ్రత వ్యాదులబారిన పడకుండా ఆరోగ్యంగా ఉండటానికి ఎంత గానో సహకరిస్తుందని తెలిపారు. ఎ.ఎన్.ఎం.సుజాత హ్యాండ్ వాష్ చేసే విధానాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బదిలీ పై వెళ్తున్న కమిషనర్ ను సన్మానించిన జనయేత్రీ ఫౌండేషన్ కుటుంబ సభ్యులు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: మిర్యాలగూడ: నల్గొండ జిల్లా బ్యూరో: జూన్: 26



గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో మునిసిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించి మిర్యాలగూడ మున్సిపాలిటీలో తనదైన శైలిలో నిజాయితీ నిబద్ధతతో సేవలు అందిస్తూ ఇటీవల జరిగిన ట్రాన్స్ఫర్ లలో భాగంగా బదిలీపై వెళ్తున్న మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ అలీ ను గురువారం జనయేత్రీ ఫౌండేషన్ కుటుంబ సభ్యులు మరియు వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కలిసి శాలువాతో సన్మానించి బొకే , మరియు మెమొంటో అందజేశారు. అనంతరం డాక్టర్ మునిర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న తనకు తెలియజేయగానే వెంటనే పరిష్కరిస్తూ డేరింగ్ డ్యాషింగ్ గా తన విధులను నిర్వర్తించిన వ్యక్తి మున్సిపల్ కమిషనర్ అని కొనియాడారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ అంటే చెత్త చెదారం మురికే కాదు అందరి తో సమన్వయంతో పనిచేస్తూ అందరి మన్నులు పొందటమే గొప్ప విషయమని గుర్తు చేశారు. యూసఫ్ అలి, కమిషనర్ గా ఎక్కడికి వెళ్లిన అక్కడ తనదైన ముద్ర వేసుకుంటారని వారన్నారు. ఈ కార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు నల్లగొండ జిల్లా అధ్యక్షులు అహ్మద్, కార్యనిర్వాహక అధ్యక్షులు కొమరోజు యాదగిరి మరియు ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,జాకీర్ హుస్సేన్, సోహెల్ ,రఫీ, అమీర్ అలీ, షాహీర్, పోగుల సందీప్, ప్రవీణ్,హుస్సేన్ కొత్తపల్లి సైదులు, శ్రీనివాస్ , నాగయ్య తదితరులు పాల్గొన్నారు

# అనంతకోటి పుణ్య ఫలాలను అందించేదే ఆషాడమాసం

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



చాంద్రమానం ప్రకారం ఆషాఢమాసం సంవత్సరంలో నాల్గవ మాసం. చంద్రుడు పూర్ణిమ రోజున పూర్వాషాఢ, ఉత్తరాషాఢ నక్షత్ర సమీపంలో సంచరిస్తూ ఉండటంవల్ల ఈ మాసానికి ఆషాడం అని పేరు వచ్చిందన్నారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా రామకోటి కార్యాలయంలో మాట్లాడుతూ ఆధ్యాత్మిక పరంగా చూస్తే ఆషాఢం అనంతకోటి పుణ్య ఫలితాలను అందించే మాసంగా పేరొందిందన్నారు. ఈ మాసం అమ్మ ఆరాధనకు శ్రేష్ఠమైనదన్నారు. గోల్కొండ కోటలోని జగదాంబ ఆలయంలో గురువారం మొదటి బోనాల వేడుకలు ఆరంభమౌతాయి. ఘటం ఎదుర్కోళ్లతో సంబరాలకు శ్రీకారం చుడతారన్నారు. తెలంగాణ ప్రాంతంలో బోనాల జాతరను ఘనంగా జరుపుతారు. దీనినే 'బోనాల పండుగ', 'ఆషాఢ జాతర'గా పిలుస్తారు. దక్షిణాయనంలోనే పండుగలు ఎక్కువ. తొలి ఏకాదశి, చాతుర్మాసదీక్ష, గురుపూర్ణిమ, దక్షిణాన ప్రవేశం వంటి ఎన్నో విశేషాలకు నెలవు ఈ ఆషాఢమాసం అన్నారు. మనం కూడా ఆచారాలు పాటిద్దాం. పూజాఫలం పొందుదాం అన్నారు.

# కార్మిక వర్గంసమరశీల పోరాటాలకుసిద్ధం కావాలి:

జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి: సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయ
(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):







కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను రద్దు చేసేవరకు మోడీ ప్రభుత్వం పై కార్మికవర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు మునుగోడు జనరల్ బాడీ విస్తృతస్థాయి సమావేశం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అధ్యక్షతన సమావేశంజరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. వారి లాభాల కోసమే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తుందన్నారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను 4 లేబర్ కోడ్స్ మార్పు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారతారని అన్నారు. ఈ కోడ్స్ వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు,సంఘం పెట్టుకునే హక్కు, జీతభత్యాల కోసం భేరసారాల హక్కు కోల్పోతారన్నారు. పనిగంటలు విపరీతంగా పెరుగుతాయన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆశ వివోఏ మధ్యాహ్న భోజనం అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని అసంఘటితరంగా కార్మికులకు కార్మికులకు సంక్షేమ బోర్డు లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు ఆపకపోతే జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె మోడీ ప్రభుత్వానికి ఒక గుణపాఠం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మునుగోడు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ, సిఐటియు సీనియర్ నాయకులు మొగుదాల వెంకటేశం, చిట్టి మల్ల లింగయ్య,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కోరే లలిత, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కత్తుల సైదులు, నల్లగంటి లింగస్వామి,బి. కలమ్మ, బిపంగి నాగరాజు, ఇరిగి యాదగిరి, గండూరి వెంకన్న, సల్వోదు రామలింగా చారి, నీలకం రాములు, ఈరటి వెంకటయ్య, నక్క నరసింహ, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలను సందర్శించిన..సెంట్రల్ టీం.....



స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా బొమ్మకుర్ పరిధిలో ఉన్న రాళ్ళ తండా ఎంపీపీఎస్ పాఠశాలను సెంట్రల్ టీం సభ్యులు కరుణాకర్ మరియు కృష్ణ అనంతరం%వీుూ ఘశ్రీశ్రీఖఘ్ఖఆ ఎఘ్రుఅఝ% పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంత, టాయిలెట్లు, హ్యాండ్ వాష్, సంపు, బోర్ మోటార్ పరిసరాలు పరిశుభ్రతలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల %ఎవీ దీ%.ఉప్పలయ్య , ఉపాధ్యాయుడు %వీ%.వీరన్న ,పంచాయతీ కార్యదర్శి సుజాత , గ్రామస్తులు శ్రీ కిష్టయ్య మరియు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యత తో అందించాలి

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమ శిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించిన కలెక్టర్ గండీడ్ జూన్ 26 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం సల్కార్ పేట గ్రామం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,జడ్.పి.హైస్కూల్,పూర్వ ప్రాథమిక పాఠశాల (అంగన్ వాడి ) లను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యత తో అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమ శిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గురువారం గండీడ్ మండలం సల్కార్ పేట గ్రామంలో పర్యటించి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు,జడ్.పి.ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాల లో 1,2,3 వ తరగతి గదులలో విద్యార్థుల బోధన పరిశీలించారు .3 వ తరగతి లో గణిత కూడికలు గురించి%జ%బోధన చేస్తుండగా విద్యార్థుల వద్దకు వెళ్లి గణిత కూడికలు పరిశీలించారు ఒకటవ తరగతి కి వెళ్ళి ఇంగ్లీష్ లో %ూ, దీ, జ ,ణ% ఇంగ్లీష్ అక్షర మాల చదివించారు. ఇంగ్లీష్,తెలుగు అక్షరమాల ,గణిత ప్రాథమిక భావనలు, రోజూ కొత్త పదాలు నేర్పించాలని, బాగా చదివించాలని,వెనుకబడిన విద్యార్తులపై బాగా శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు సక్రమంగా హాజరు కాని విద్యార్థులను రెగ్యులర్ గా హాజరు అయ్యేలా చూడాలని అన్నారు. ఎటువంటి ఫిర్యాదులు రానివ్వద్దని సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రం గా ఉంచాలని సూచించారు అంగన్వాడీ ని తనిఖీ చేశారు. అంగన్వాడీ లోని మధ్యాహ్నం భోజనం చేస్తున్న పిల్లలు ఆహారాన్ని పరిశీలించింది ఆహారంలో నాణ్యత లేకపోవడం వల్ల అసంతృప్తి వ్యక్తం చేసింది పప్పు చారు లాగా పలుచగా ఈరోజు గుడ్డు పెట్టారా ఎందుకు పెట్టలేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు .పిల్లలకు,గర్భిణీ ,బాలింతలకు పౌష్టిక ఆహారం,గుడ్లు సక్రమంగా అంద చేయాలని,వారి పర్యవేక్షణ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రం పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు తర్వాత జడ్.పి. ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను కలెక్టర్ రుచి చూసి పరిశీలించారు. వెజిటేబుల్ కర్రీ పలుచగా నీళ్ళ లాగా ఉండడం తో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని అన్నారు. తర్వాత స్టోర్ రూమ్ లో బియ్యం,ఆహార పదార్థాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో. తహశీల్దార్ బి.మల్లికార్జున రావు, తదితరులు ఉన్నారు

# విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన

శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో,
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 26:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామంలో గురువారం రోజున అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. మాదగద్రవ్యాలు సేవించడం ద్వారా కలిగే నష్టాలు, అనర్థాలను ప్రజలకు వివరించారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించడం జరిగింది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రైతన్నల ఖాతాల్లోకి రూ.9వేల కోట్లు

శంషాబాద్‌లో ఘనంగా రైతు సంబరాలునిజమైన రైతు పాలన ఇదే: శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్
రైతన్న కష్టానికి ప్రభుత్వ మద్దతే గట్టి భరోసా, శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజయ్ యాదవ్
శంషాబాద్, జూన్ 26 (మన సాక్షి గొంతుక)




:రైతన్నల చెమట చిందించిన మట్టికి గౌరవం దక్కించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం రైతుల హృదయాలను తాకింది. రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి రూ. 9,000 కోట్ల పంట పెట్టుబడి సాయం నేరుగా జమ చేయడం శంషాబాద్ మండలంలో పెద్ద పండుగలా మారింది. ఈ సందర్భంగా స్థానికంగా ఘనంగా రైతు సంబరాలు నిర్వహించారు.పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు. వేదికపై రైతులకు సన్మానాలు చేశారు. "మాటలకంటే చేతలే గొప్పవి. మట్టివాడికి గౌరవం ఇచ్చే పాలన ఇది. రైతన్నను దయనీయం కాదు, దైవం అనే భావనతో ముందడుగు వేసింది ఈ ప్రభుత్వం" అని మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్ పేర్కొన్నారు.రైతులు మాట్లాడుతూ "ఈసారి ఖాతాలోకి డబ్బు వచ్చిందంటే నిజంగా మనం గుర్తింపు పొందామన్న భావన కలిగింది. అప్పులు తీర్చుకునేందుకు ఊరట లభించింది. పంటలు వేసేందుకు సాహసానికి మార్గం కనిపించింది" అన్నారు.పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో బొబ్బిలి శేఖర్ (కౌన్సిలర్), సులోచన, గణేష్ నాయక్, కారుకొండ రమేష్, నరసింహ ముదిరాజ్, రవీందర్ నాయక్, నేరటి నరసింహ, శేఖర్ గుప్తా, భాస్కర్ రెడ్డి, సర్పంచ్ రాముల నాయక్, జగన్నాథం, బిర్లా కృష్ణ, లింగం గౌడ్, మల్లేశ్ యాదవ్, ఉమా మహేశ్వర్, శ్రీనివాస్ యాదవ్, శ్రీరాములు, రాకేష్, సంజు, పాండు యాదవ్, ప్రభాకర్, ఇంద్రసేన, శ్రీనాథ్, ఇమ్రాన్, వర్ధన్, జగదీష్, అభిషేక్ ప్రసాద్, ప్రభు చారి తదితరులు పాల్గొన్నారు.స్థానిక యువత, మహిళలు, ప్రజాప్రతినిధులు, పెద్దలు భారీగా హాజరై ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందించారు. వేదిక నిండా "జై రైతన్న %-% జై పాలన" నినాదాలు మార్మోగాయి. రైతు సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న ఈ పాలనతో గ్రామీణ జీవితం కొత్త ఉత్సాహంతో వేడుకలు జరుపుకున్నారు.

# నాణ్యమైన భోజనం అందించాలి...
## ఎస్ఎఫ్ఐ డిమాండ్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్: 26






నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం ముకుందాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో భోజన పరిశీలన చేసిన ఎస్ ఎఫ్ ఐ నాయకులుఅనంతరం పాఠశాల ని సర్వే చేసి విద్యార్థులతో మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్ కోరే రమేష్ మాట్లాడుతూవిద్యార్థులు ఆ పాఠశాలలో భోజనం బాగుండడం లేదని చెప్పి కూరలు బాగా ఉండడం లేదని చెప్పి ఇంటి దగ్గర నుండి బాక్సులు తెచ్చుకోవడం జరిగింది ఒక రోజు మొత్తం కూడా అన్నం తినని పరిస్థితి ఉంది అది తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులు అక్కడికి చేరుకొని విద్యార్థులతో మాట్లాడి నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల హెడ్మాస్టర్ తో మాట్లాడి అక్కడ ఉన్న వంట వాళ్ళతో కూడా మాట్లాడి మధ్యాహ్న భోజనం మంచిగా పెట్టాలని మెనూ ఇంప్లిమెంట్ చేయాలని అన్నారు. ఆ పాఠశాల కు ఇంతవరకు పీఈటీ లేని పరిస్థితి ఉంది అదే విధంగా వంటగది కూడా లేదు తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని పిఈటీ నియమించాలి, వంటగదిని కూడా నిర్మాణం చేయాలని అన్నారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బుడిగపాక వర్షిత్ కుమార్ సాయి నాగరాజు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకితీసుకువెళ్లాలి

-46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



నగరంలోని 46వ డివిజన్ మడికొండ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో విలేకరుల సమావేశంలో 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్ మాట్లాడుతూ...ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ ప్రతిపక్ష పార్టీలు సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ఎందుకు విమర్శిస్తేలేరని అన్నారు. ఇట్టి విషయంలో భాగంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ఉచిత కరెంటు,గ్యాస్,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత బస్సు మరియు హామీ ఇవ్వని సన్న బియ్యం కార్యక్రమం చేపట్టడం ప్రజలల్లో సంతోషంగా భావిస్తున్నారు.ప్రతి కార్యక్రమం సోషల్ మీడియా ద్వారా ఎండగట్టాలని పిలుపునిచ్చారు.గత ప్రభుత్వంలో ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తుందని అన్నారు.కానీ ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజలు దొడ్డు బియ్యంతో తింటున్నారని బాధపడుతు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సన్న బియ్యం కార్యక్రమం చేపట్టడం సంతోషకరమని ప్రజలు హర్షం చేస్తున్నారు.వివిధ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత కాంగ్రెస్ పార్టీకే ఉందని రాబోయే గ్రామ పంచాయతీ,జెడ్పీటీసి,కార్పొరేటర్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పై ఉందని కష్టపడ్డ వాళ్లకు తగిన గుర్తింపు ఏఐసిసి ఇన్చార్జి మీనాక్షి నటరాజన్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి మహేష్ కుమార్ గౌడ్,పార్టీ కోసం కష్టపడ్డ వాళ్లను తగిన ప్రాధాన్యత పదవులు వస్తాయని అనడం చాలా సంతోషకరమని అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను
## అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ పరిధిలోని పలువురు పేదలకు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్తోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి గౌరవ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ల ముఖ్యమంత్రి సహాయనిధి ని మంజూరు చేయించి కావున గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 129 డివిజన్ సూరారం వాసులు కె సాయమ్మ 60,000/ రూ -, తొండం పోచమ్మ - రూ 30,000/-, 130 డివిజన్ సుభాష్ నగర్ వాసులు ఎర్రవెల్లి సంజీవ్ రెడ్డి- రూ 60,000/-, సోమన్నగారి సాకేత్ రెడ్డి - రూ 29,000/-, కొంపల్లి మున్సిపాలిటీ వంకాయల కోమల దేవి -రూ 25,000/-, 128 డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ ఎల్లమ్మ -రూ 60,000/- మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, మాజీ కార్పొరేటర్ పల కృష్ణ, సిద్ధబోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేబి శ్రీనివాస్, పండరి రావు, సంతోష్ ముదిరాజ్, ఎండి లాయక్, ఎండి అంజాద్, సయ్యద్ షఫీ, సురేందర్ రెడ్డి, ఎండి గఫ్ఫార్, అజయ్, తులసి రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న
## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 26:





మెదక్ జిల్లా. శివంపేట మండలం, గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి శ్రీశ్రీశ్రీ గురు పీఠం శ్రీ గురుదత్త సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చన చేసి ఆ స్వామి వారిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి అలాగే గూడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉష్గొని శంకర్ గౌడ్ గారి మనుమరాలు నూతన నామకరణ మహోత్సవంలో పాల్గొన్న మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి. ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్,జంగం వెంకటేష్,మంతూర్ రమేష్, జనరల్ సెక్రటరీ కందికొండ అశోక్, రాజిరెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెంది వెంకటేష్,రాజు,గొల్లపల్లి పెద్ద నరసన్న తదితరులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంట్ వద్ద సోలార్ మోడల్ హౌస్ ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్ జూన్ 26/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




సింగరేణి కాలరీస్, సింగరేణి సంస్థ విద్యుత్ ఉత్పత్తిలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతోంది. ఈ క్రమంలో, కొత్తగూడెం ఏరియాలోని 10.5 మెగావాట్స్ సోలార్ పవర్ ప్లాంట్ 3 ఇంక్లైన్ వద్ద నూతనంగా నిర్మించిన సోలార్ మోడల్ హౌస్‌ను సింగరేణి డైరెక్టర్లు డి. సత్యనారాయణ రావు (ఈ%అ%ఎం), ఎల్.వి. సూర్యనారాయణ (ఆపరేషన్స్), మరియు కె.వెంకటేశ్వర్లు (ప్లానింగ్ %అ% ప్రాజెక్ట్స్) గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఈ%అ%ఎం) డి. సత్యనారాయణ రావు మాట్లాడుతూ, దాదాపు రూ. 37 లక్షల వ్యయంతో ఈ సోలార్ మోడల్ హౌస్‌ను నిర్మించినట్లు తెలిపారు. సింగరేణి సోలార్ పవర్ ప్లాంట్ల విస్తీర్ణం, వాటి వివరాలు, భవిష్యత్ ప్రాజెక్టులను ప్రజలకు, ఉద్యోగులకు వివరించడమే ఈ మోడల్ హౌస్ ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు.ఈ మోడల్ హౌస్ లో ఆర్.జి. 3 ఓపెన్‌కాస్ట్ ఓబి డంప్‌పై ఏర్పాటు చేయబోయే సోలార్ ప్లాంట్, ఎస్టీపీపీ వద్ద నిర్మించనున్న 5 మెగావాట్స్ ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, మరియు నూతనంగా నిర్మించబోతున్న 22.5 మెగావాట్స్ సోలార్ పవర్ ప్రాజెక్ట్ వంటి కీలక ప్రాజెక్టుల వివరాలను సమగ్రంగా విశ్లేషించేందుకు వీలుగా ఈ నిర్మాణం చేపట్టినట్లు డైరెక్టర్ సత్యనారాయణ రావు వివరించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డైరెక్టర్లతో పాటు కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలేం రాజు, జీఎం (ఈ%అ%ఎం) సోలార్ ఎనర్జీ జి.ఎస్. జానకి రామ్, జీఎం (ఈ%అ%ఎం) వర్క్ షాప్ %అ% ఎనర్జీ మేనేజ్‌మెంట్ వి. ఫిట్జెరాల్డ్ జేసురత్నం, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి జక్కుల గట్టయ్య, ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ఏ. ఉపేందర్ బాబు, ఎస్ఓ2 జీఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కె. సూర్యనారాయణ రాజు, ఏజీఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏజీఎం (ఫైనాన్స్) కె. హస సుమలత, డీజీఎం (పర్సనల్) జీవీ మోహన్ రావు, డీజీఎం (ఈ%అ%ఎం) ఏరియా వర్క్ షాప్ టి. శ్రీకాంత్, ఇతర విభాగాల అధిపతులు, సంబంధిత అధికారులు, ఉద్యోగులు, మరియు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 27 జూన్ 2025

# సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక,రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ యందు సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, టీజీటీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్ పాల్గొన్నారు.వారు ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ గిరిజన జాతి కోల్పోతున్న సాంప్రదాయ సంస్కృతిని పరిరక్షిస్తూ రాజ్యాంగం లో గిరిజనులకు కల్పించిన హక్కులు మరియు బహుజన వర్గాల అభివృద్ధికై సమానత్వం సమన్యాయం అనే నినాదంతో రాజ్యాధికార సాధనే లక్ష్యంగా సేవాలాల్ సేన ఉద్యమాలు చేస్తున్నదని అన్నారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన చట్టాలను పోరాడి సాధించిన రిజర్వేషన్లు ప్రభుత్వ పాలకులు యుహాత్మకంగా రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని ఒక్కొక్కటిగా తుంగలో తొక్కుతూ అన్ని రంగాలలో తూట్లు పొడిచే పనిలో నిమగ్నమయ్యారని స్పష్టమవుతున్నదని అన్నారు. ఇప్పటికైనా బంజారా సమాజం మేల్కొని జీవో నెం3 విషయంలో ఐక్యంగా పోరాటాలు చేయాలని అన్నారు.జీవో నెం 3 కోల్పోవడం వల్ల ఎంతో మంది గిరిజన విద్యార్థులు చదువుకొని నిరుద్యోగులుగా ఉండిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలా ఎన్నో సమస్యలు బంజారా జాతి ఎదుర్కొంటుంది కాబట్టి జూన్ 28 29 తేదీలలో డాన్ బాస్కో హాల్ ప్రగతి నగర్ రామంతపూర్ హైదరాబాద్ యందు జరుగు సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక,రాజకీయ శిక్షణ తరగతులలో ఎంతోమంది నికార్సైన సేవాలాల్ సేన సైనికులను తయారు చేసి ఈ రాష్ట్రంలో బంజారాలకు జరుగుతున్న అన్యాయాలపై బలంగా ఉద్యమించడానికి సేవాలాల్ సేన సైనికులు శిక్షణ తీసుకుంటారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి జరుపల లాలు నాయక్, జూలూరుపాడు మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్,అనిల్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు విధిగా పాటించాలి

డిఇఓ రమేష్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



ప్రైవేటు పాఠశాలలు కచ్చితమైన నిబంధనలు పాటించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఎస్. పీ.ఆర్ ప్రైవేటు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డులను డిఇఓ రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రతీ ప్రైవేటు పాఠశాల తప్పనిసరిగా యాజమాన్య బోర్డు,గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ బోర్డు సభ్యులు తప్పనిసరిగా నెలవారి సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. అదే విధంగా విధిగా తల్లిదండ్రులతో ప్రతినెలా తప్పనిసరిగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. భద్రతా,ఆరోగ్య పరిశుభ్రతా కమిటీల ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు,ఇంటర్నెట్‌కు బానిసలు కాకుండా అవగాహన కల్పించాలన్నారు. నియమ నిబంధనలకు లోబడి ఫీజులు ఉండాలని,ఎట్టి పరిస్థితుల్లో పాఠశాలలో పుస్తకాలు,నోట్‌పుస్తకాలు,యూనీఫాం విక్రయించవద్దని డిఇఓ స్పష్టం చేశారు. స్కూల్ బస్సులు భద్రతా నియమాలు పాటించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బస్సులో విద్యార్థుల పూర్తి రక్షణకు రోడ్‌సైడ్ పాఠశాలలు తప్పనిసరిగా రోడ్డుపై జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.పాఠశాలల్లో తప్పనిసరిగా అగ్నిమాపక భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు.ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలను పాఠ్య ప్రణాళికలో భాగం చేయాలన్నారు. పాఠశాల భవనాలు పూర్తి భద్రతతో ఉండాలని, ఓపెన్ కారిడార్ ఉన్న అంతస్తుల్లో గ్రిల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల చదువు, ఫీజులు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.



# మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ

జులై 7న ఎమ్మార్పీఎస్ దినోత్సవాన్ని వాడవాడల నిర్వహించాలి జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగ ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 26)సూర్యా పేట:

మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని వచ్చేనెల జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని వాడ వాడలా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు జిల్లా నియోజకవర్గం ,మండల కేంద్రం,గ్రామ గ్రామాన జెండా పండుగగా నిర్వహించాలని కోరారు. 30 ఏళ్లు గా మాదిగలు ఏ బి సి డి ల వర్గీకరణకు సుదీర్ఘ పోరాటం చేశారని సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింత బాబు మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనుకు జానయ్య మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జీ చింత సైదులు మాదిగ, పడిదల ఈదయ్య మాదిగ, మొండి కత్తి లింగయ్య మాదిగ, ముక్కంటి మాదిగ, సైదులు మాదిగ, పెదపంగు కాటమయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు

# యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లిజీవితాలునాశనంచేసుకోవద్దు

పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ప్రజాగొంతుక /పాపన్నపేట జూన్ 26

యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లి తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.గురువారం పాపన్నపేటలో మత్తుపదార్థాల నిర్మూలనపై జూనియర్ కళాశాల విద్యార్థులతో కళాశాల నుండి గ్రామంలోని ప్రధాన కూడలి వరకు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.స్థానిక వద్ద డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఎస్సై శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...విద్యార్థులు చెడు వ్యవసనాల వైపు వెళ్లొద్దన్నారు.మంచి అలవాట్లతో జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్, తదితర మత్తు పదార్థాలు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.ఎమ్మార్వో సతీష్ కుమార్, ఎంపీడీవో విష్ణువర్ధన్, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.









# ఐక్యంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవాలి

సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్ ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 26)సూర్యాపేట:

క్రైస్తవులంతా ఐక్యంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకుందామని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు మీసాల గోవర్ధన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రేస్ టెంపుల్ లో ఏర్పాటు చేసిన జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రైస్తవ సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వాలు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా క్రైస్తవ సమాజానికి ఎంతగానో సేవలందించిన దళిత సంఘ జాతీయ నాయకులు గుద్దేటి ఎల్లయ్య మాదిగ ను సన్మానించారు అనంతరం ఆయన వైద్య ఖర్చులకోసం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కాసర్ల శ్రవణ్ కుమార్, చీఫ్ అడ్వైజర్ కొత్తపల్లి సిల్వి ,కమిటీ వైస్ ప్రెసిడెంట్ రేమిడాల ప్రకాష్, ప్రధాన కార్యదర్శి కాపర్తి సైమన్, కోశాధికారి పూజర్ల శామ్యూల్, కిరణ్, చీఫ్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ,సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షుడు జలగం డేవిడ్ రాజ్ ,సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు కే కరుణాకర్, కోదాడ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ బ్రదర్ రామారావు ,తుంగతుర్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి జాషువా తో పాటు 23 మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పాస్టర్లు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేయాలి పాండురంగారెడ్డి

కాంగ్రెస్ పార్టీ అంటేనే....పేదోడి కళ్ళల్లో ఆనందంసంస్థాగత నిర్మాణం పటిష్టంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందని కప్పాటి పాండురంగా రెడ్డి, మదన్ పాల్ రెడ్డి అన్నారు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరంనియోజకవర్గం మహేశ్వరం మండలం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సూచన మేరకు పోంరడ్ల గ్రామ కమిటీని కస్టర్ కన్వీనర్ కంబాలపల్లి మదన్ పాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి కస్టర్ సభ్యులు ప్రకటించిన అనంతరం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి. కన్వీనర్ మదన్ పాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన 17 మాసాలలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ సేవలు 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రేషన్ కార్డుల మంజూరు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస్ పంపిణీ, రైతుల రుణమాఫీ, రైతు భరోసా, తదితర పథకాలను అమలు చేస్తున్నది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగాల భర్తీ, బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంతో పాటు పలు అభివృద్ధి పనులు చేస్తున్నా.. జరుగుతున్నా. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్య అరోపనలను తిప్పికొట్టాడంలో, బిఅర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో జరిగిన దోపిడీ తెలంగాణ రాష్ట్రానికి చేసిన తీరని అన్యాయాన్ని, ఆర్థిక,సంక్షోభాన్ని వివరించడం లో, కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న సంక్షేమ అభివృద్ధి పట్ల ప్రజలకు విడమర్చి చెప్పడంలో విపలంకాకుండా సంస్థా గతంగా నాయకులకు అవగాహన కలిపిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించేలా కార్యకర్తలు సంసిద్ధం చేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కస్టర్ సభ్యులు,బూసమోని యాదయ్య,బండ వేణుగోపాల్,బొక్క సంజీవరెడ్డి, పాండు,ప్రభాకర్,పస్పలత తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోజు హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగే తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ధర్నాను విజయవంతం చేద్దాం!

"డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బాకీ చంద్ర భాను"ప్రజాగొంతుక న్యూస్ // మద్దూరు మండలం ( ఏలూరి, బాలకృష్ణ )



ప్రభుత్వ పాఠశాలలను, అందరికీ నిర్బంధ ఉచిత విద్య రాజ్యాంగ సూత్రాన్ని కాపాడుకుందాం అని మద్దూరు మండల్ లో మండల జిల్లా భాద్యులతో కలిసి విలేకరుల సమావేశంలో రేపు హైదరాబాద్ లోని ఇంద్ర పార్క్ వద్ద జరగబోయే ధర్నా కార్యక్రమాన్ని,విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,ఇట్టి ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ,రెండు దశాబ్దాలుగా రాష్ట్రంలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ప్రభుత్వ బడులను కాపాడుకుందాం, గుణాత్మక, ప్రామాణిక, ఉచిత నిర్బంధ విద్యను అమలు చేసుకుందాం అనే నినాదంతో ధర్నాలు, నిరసనలు, విద్యా పోరాట యాత్రలు ,రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహిస్తూ వస్తున్నది.విద్య వైద్యారంగ వ్యతిరేక విధానాల కొనసాగింపు నిలిపివేసి అన్ని వసతులతో, సెమీరెసిడెన్షియల్ పాఠశాలల అభివృద్ధితో, కనీస వసతులు గల కల్పనతో పాఠశాలలు కొనసాగించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని,ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ నియామకాలు జరగాలని డిమాండ్ చేస్తున్నది.కళాశాల, టెట్, బీఈడీ, విశ్వవిద్యాలయ స్థాయి వరకు పెండింగ్లో ఉన్న బోధన, బోధనేతర ఖాళీలను భర్తీ చేయాలని కార్యక్రమాలు నిర్వహిస్తున్నది.వీటన్నింటికీ సరిపోయే విధ్యా బడ్జెట్ ను పెంచాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నది,అయినా కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి విద్యారంగం మీద కొనసాగుతున్నది.వీటిని ప్రతిఘటించడానికి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడానికి ఈ రోజు జరిగే ధర్నాకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలిరావాలని "డిటిఎఫ్" పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామన్నారు,ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యతలు మల్లేశం, నర్సింలు, రఫ్ఫత్, శ్రీనివాస్ రెడ్డి,ప్రశాంత్ ,రవి ,శిరీష తిరుమలేశు తదితరులు పాల్గొన్నారు.

# హాలియా నూతన సీఐ సతీష్‌రెడ్డి ని కలిసిన సురేందర్..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



నాగార్జున సాగర్ నియోజకవర్గం హాలియా సీఐగా సతీష్ రెడ్డి బాధ్యత లు స్వీకరించడంతో గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకుడు నామాల సురేందర్ మర్యాద పూర్వకంగా కలసి శాల్వతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు



# పీర్ల పండుగ ఉత్సవాలకు ఆహ్వానం

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ కేంద్రం లోని పీర్లచావిడి వద్ద జూన్ 26 నుండి జూలై 06 వరకు 11 రోజుల పాటు జరిగే (మొహరం) పీర్ల పండుగ ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ కార్యాలయంలో అధ్యక్షుడు షేక్ సైదా, కమిటీ సభ్యులు నవాబ్ జాని, కొత్తపల్లి మధుసూదన్, భీమపంగు వెంకటేశ్వర్లు, కొల్లోజు నాగేంద్ర చారి, నందిగామ నాగేందర్ షేక్ నయీమ్ లకు ముజావర్లు షేక్ సైదా,నాగుల్ మీరా,మొయిన్ ఆహ్వాన పత్రాలను అందజేశారు.




# మధ్యాహ్న భోజన పథక వర్కర్లకు పెండింగ్ జీతాలు చెల్లించాలంటూ ఎమ్మెల్యే వంశీకృష్ణకు వినతిపత్రం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

తెలంగాణ రాష్ట్రం అచ్చంపేటలో మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న వంట కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి వినతిపత్రంతో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణను కలిసి వినతి తెలిపారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వర్కర్లు ఎమ్మార్వో కార్యాలయం నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్. మల్లేష్, సీపీఐ అచ్చంపేట నియోజకవర్గ కార్యదర్శి పెరుముల గోపాల్ మాట్లాడుతూ %-% వంట కార్మికులకు గత ఆరు నెలలుగా జీతాలు ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచినందున ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే గుడ్ల బిల్లులు కూడా చెల్లించాలని, ఎన్నికల ముందు ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.10,000 ప్రోత్సాహకాన్ని ఇచ్చాలని కోరారు.కట్టెల పొయ్యిలతో వంట చేయడం వలన కార్మికుల ఆరోగ్య పరిస్థితులు దెబ్బతింటున్నాయని, వెంటనే గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని కోరారు. అలాగే కార్మికులకు గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించాలన్నారు. ఒక్కో విద్యార్థికి ఒక్కో భోజనం నిమిత్తం రూ.20 మంజూరు చేయాలని, సంవత్సరానికి రెండు జతల కాటన్ యూనిఫామ్స్ కూడా ఇవ్వాలని తెలిపారు. పెరిగిన ధరల నేపథ్యంలో కార్మిక చట్టాల ప్రకారం కనీస వేతనం నెలకు రూ.26,000 గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంట కార్మికులు కలమ్మ, రాములమ్మ, అచ్చమ్మ, పల్లవి, బాలమణి, భద్రమ్మ, గోరెమ్మ, మాధవి, మంగమ్మ, లలిత, అలివేల తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ వారు ఇచ్చిన రేటు కంటే అధిక మొత్తంలో “ఆశీలు” వసూలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భక్తులను ఇబ్బందికి గురి చేస్తున్న ఆశీలు వసూలుదారుపై భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో కి ఫిర్యాదు చేసిన.యూత్ కాంగ్రెస్ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షుడు ఎడారి ప్రదీప్ కుమార్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల శ్రీ సీతరామచంద్ర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకునే భక్తులు చిన్న కారులు మరియు ఆటోల ద్వారా ఆలయానికి వెళ్లే దారిలో గ్రామపంచాయతీ ఆశీలు పాట ద్వారా ప్రభుత్వం వారు నిర్ణయించిన ధర 50/-రూ వసూలు చేయవలసి ఉండగా, 100/- రూపాయలు వసూలు చేస్తున్నారని విషయం యూత్ కాంగ్రెస్ వారి దృష్టికి రావడంతో ఈరోజు యూత్ కాంగ్రెస్ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు ఎడారి ప్రదీప్ కుమార్,యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ చింతిరేల సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో గారికి ఆశీలు నిర్వాహకులపై ఫిర్యాదు చేయడం జరిగింది.భక్తుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్న ఆశీలు నిర్వాహకులపై త్వరితగతన విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా వారు ఫిర్యాదు ద్వారా కోరడం జరిగింది.

# సిపిఐ 12 మండల మహాసభను జయప్రదం చేయండి

పి దేవేంద్ర గౌడ్ సిపిఐ మహేశ్వరం మండల సహాయ కార్యదర్శి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర%శీ% మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 12వ మండల మహాసభ మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఎస్ వి జె కన్వెన్షన్ హాల్లో నిర్వహించడం జరుగుతుంది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్, మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య, కందుకూరు మండల కార్యదర్శి కే రాజు తదితరులు హాజరవుతున్నారు. ఈ మహాసభలో ప్రజా సమస్యలు కార్మికుల సమస్యలు చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు కావున ఈ మహాసభలలో ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు.

# వృత్తి రక్షణ, వృత్తి సంక్షేమం కోసం ఉద్యమించాలి: వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):




వృత్తిరక్షణ, వృత్తి సంక్షేమం కోసం ఉద్యమించాలని వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో వృత్తి సంఘాల ముఖ్య బాధ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి విస్మరించిందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. సేఫ్టీ కిట్లు, పింఛన్లు, పెండింగ్ ఎక్స్గ్రేషియా వెంటనే ఇవ్వాలని ఆయన అన్నారు. గొర్రెల మేకల పెంపకదారులకి పెండింగ్ లో ఉన్న గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాలని, గొర్రెలకు సంచార వైద్య బృందాల ద్వారా వైద్యం అందించాలని ఆయన అన్నారు. కుమ్మరి వృత్తిదారులకు వృత్తి సంక్షేమం కోసం, వృత్తి రక్షణ కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వృత్తిదారులందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రజక వృత్తిదారులకు ప్రభుత్వం ఇస్తానన్న హామీలు అమలు చేయలేదని ఆయన అన్నారు. వడ్డెర వృత్తిదారులకు సివిల్ కాంట్రాక్ట్ పనులు వృత్తిరీత్య వారికి కేటాయించాలని, వడ్డెర ఫెడరేషన్ ఏర్పాటు చేసి శరతుల్లేకుండా ప్రభుత్వం టెండర్ లో భాగస్వాములుగా చేయాలని ఆయన అన్నారు. అన్ని రకాల వృత్తులకి ఫెడరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలి ఏర్పాటు చేసి విధి విధానాలు రూపొందించి వృత్తిదారులకి 2000 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, సంఘం నాయకులు జెర్రిపోతుల ధనంజయ, మొగుదాల వెంకటేశం, వృత్తిదారుల సంఘం మునుగోడు నియోజకవర్గం ఉపాధ్యక్షులు సల్వోదు రామలింగా చారి, కుమ్మరి వృత్తిదారుల సంఘం నాయకులు చిట్టిమల్ల లింగయ్య,వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు వరికుప్పల ముత్యాలు, గొర్రెల మేకల పెంపకదారుల సంఘం నాయకులుఈరటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ పై సెమినార్ ఆహ్వానం

బిజెపి ఆత్మీయ కార్యకర్త బంధువులకు మహేశ్వరం మండల అధ్యక్షులు టి యాదీష్ పిలుపు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రం “భారతదేశంలో అత్యవసర పరిస్థితుల పై ప్రభావం - చరిత్ర, పాఠాలు, మరియు భవిష్యత్ దృక్కోణం” అనే అంశంపై ఒక ప్రత్యేక సెమినార్‌ను బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అధ్యక్షతన నిర్వహిస్తున్న తేదీ: 27/6/2025సమయం: మద్యానం 4.00 గంటలకుస్థలం: ఎమ్మెస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ తొండుపల్లి ముఖ్య వక్తలు :1. భూపతి రాజు శ్రీనివాస వర్మ కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి 2. పొంగులేటి సుధాకర్ రెడ్డి బీజేపీ కర్ణాటక తమిళనాడు ఇంచార్జ్ 3. ఆకుల విజయ రాష్ట్ర బీజేపీ కార్యదర్శి పాల్గొంటున్నారు. కావున ఈసదస్సులో అందరూ తప్పకుండా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగిరాజ్‌భూపాల్‌గౌడ్‌టీ.యాదిష్ మండల్ భారతీయ జనతా పార్టీ బిజెపి అధ్యక్షులు.




# ఏ ఐ తో విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలు మెరుగు....

మండల విద్యాశాఖ అధికారి ఐలయ్య ప్రజా గొంతుక న్యూస్//నర్మెట్ట

విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేసేందుకు ఏఐ పరిజ్ఞానాన్ని ఉపయోగించినప్పుడే అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడతాయని మండల విద్యాశాఖ అధికారి మడిపెల్లి ఐలయ్య అన్నారు. గురువారం నర్మెట మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథయక పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్, ఏ ఎక్స్ ఎల్ ( ఎ ఐ) ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం లో అనేక మార్పులు తీసుకువస్తుందని అన్నారు. విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని నిర్ణయించి ల్యాబ్ లను ప్రారంభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం వల్ల 3,4,5 తరగతుల విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలు మెరుగు పడుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నీలం వేణు,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లూరు లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ పవన్ కుమార్, ఏ శౌరిలు, పి రాజసులోచన తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల పాఠశాల పూర్వవిద్యార్థి ఆధ్వర్యంలో స్టీల్ ప్లేట్స్ పంపిణీ

ప్రజా గొంతుక జీడిమెట్ల

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల గ్రామము లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు భోజనం చేయడానికి గ్రామ పూర్వ విద్యార్థి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో 650 స్టీల్ ప్లేట్స్ తో పాటు విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట మున్నూరుకాపు కార్యదర్శి కుంట సిద్దిరాములు పటేల్, బీజేపీ నాయకులు బర్మా నరేష్ పటేల్, వార్డ్ మెంబర్ మస్కూరీ పద్మ, శ్రీనివాస్ రెడ్డి,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు,ఉపాధ్యాయులు గ్రామ కమిటీ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 27 జూన్ 2025

# ఫీజు దోపిడిని అరికట్టాలి

డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వర్ధం సైదులు యాదవ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్ పేరుతో జరుగుతున్న అధిక ఫీజుల వసూళ్లను అరికట్టాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ (భారత ప్రజాతంత్ర యువజన సమైక్య) అచ్చంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని ఎంఈఓ కార్యాలయ సిబ్బంది రఘుకు అందజేశారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వర్ధం సైదులు యాదవ్ మాట్లాడుతూ, "పట్టణంలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు అడ్మిషన్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి. అలాగే, యూనిఫామ్, టై, బెల్ట్, షూ, డైరీ వంటి అవసరాల పేరుతో తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయన తెలిపారు, పాఠశాలల ఎదురు బుక్స్ షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు పుస్తకాలు విక్రయిస్తున్నారని, వీటికి కనీస షాపు అనుమతులు కూడా లేవని విమర్శించారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని నిర్బంధ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అంతేకాక, ప్రైవేట్ పాఠశాలల్లో త్రాగునీరు, మూత్రశాలలు, క్రీడా మైదానాలు, ఫైర్ సేఫ్టీ వంటి మౌలిక వసతులు లేని వాటిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్య హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం సీట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద విద్యార్థుల కోసం ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు."ఇలా కొనసాగితే, అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలల ఎదుట డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసనలు, ఆందోళనలు చేపడతాం," అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మహేష్, ఉపాధ్యక్షులు నవీన్, కమిటీ సభ్యులు రంజిత్, రమేష్ నాయక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తుకు బానిస కావద్దు

మధుసూదన్ రెడ్డి చౌటుప్పల్ ఏ సి పి
ప్రజా గొంతుక న్యూస్ రాయికల్





ఆంటీ డ్రగ్స్ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున ఇంటర్నేసనల్ ఆంటీ డ్రగ్స్ డే సందర్బంగా చౌటుప్పల్ పట్టణంలో ఏ సి పి మధుసూదన్ రెడ్డి,సి ఐ మన్మధ కుమార్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఏ సి పి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలని అన్నారువినోదం కోసం డగ్స్ కి బానిస అయితే భవిష్యత్తు లేదని మత్తుకు బానిస కావద్దని తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థులు ర్యాలీ తీయడాన్ని అభినందించారు. చౌటిప్పల్ పట్టణంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించి బస్ స్థాండి వద్ద మానవహారంగా ఏర్పడి మాదకద్రవ్యాలను సేవిస్తే శరీరక, మానసిక అనారోగ్యానికి గురవుతారని యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు మేము సైతం పాటుపడుతామని పాఠశాల విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.




# ఉద్యమకారుల శాంతి దీక్షకు అనుమతి ఇవ్వాలని సీఐకి వినతి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూన్ 26 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుల పిలుపుమేరకు ఈనెల 30న మండల కేంద్రంలో ఒకరోజు శాంతి దీక్ష చేపట్టడం కొరకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సిఐ రంజిత్రావుకు వినతి పత్రం అందజేయడం జరిగిందని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి రవీందర్ తెలిపారు ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టినటువంటి ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలని కోరుతూ ఈనెల 30న ఒకరోజు శాంతి దీక్ష చేపట్టడం జరుగుతుందని మండల కేంద్రంలో శాంతి దీక్షకు ఉద్యమకారులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గణేష్, ఉపాధ్యక్షులు గిద్దెమారి సురేష్, జిల్లా నాయకులు గంట శ్యాంసుందర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు ఎండి రఫీ,దుంపల మహేందర్, తుమ్మ ప్రభాకర్, నాగరాజు, దుదిపాల జోగి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడల ద్వారా ఐక్యత స్ఫూర్తితో ముందుకు!

శేరిలింగంపల్లి,ప్రతినిధి, జూన్ 26 (ప్రజాగొంతుక) :

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాధాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ చందనగర్‌లోని పీజేఆర్ స్టేడియం లో నిర్వహించిన జిహెచ్ఎంసి కార్పొరేటర్ల క్రీడోత్సవం 2025 లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆరోగ్యకరమైన జీవనశైలి, స్నేహభావం మరియు నాయకత్వ విలువలను ప్రోత్సహించేందుకు నిర్వహించబడింది. గెలుపు లేదా ఓటమికంటే పాల్గొనడం గొప్పది అనే సందేశాన్ని ఈ క్రీడలు అందిస్తున్నాయి. ఆటలో స్ఫూర్తి మిన్న, విజయం కన్నా విలువైనది అని పేర్కొన్నారు.




# విద్యార్థులకు కంప్యూటర్ క్లాసులు నేర్పించాలి

టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ
ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూన్ 26 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపుమేరకు మండలంలోని బాలుర బాలికల ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలను తమ దృష్టికి తీసుకురాగా పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులకు కంప్యూటర్ క్లాసులు నేర్పించాలని వినతి పత్రం అందజేసిన టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ ప్రభుత్వ బాలుర పాఠశాలలో గోడలకు పెచ్చులు ఊడిపోయి శిథిలావస్థకు చేరాయని వాటిని పునర్నిర్మించాలని పాఠశాలలో కొత్త బెంచ్ లను ఏర్పాటు చేయాలని కంప్యూటర్ క్లాసులు నేర్పించాలని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో నాయకులు బిఆర్ఎస్ కుతాటి రమేష్, టిఆర్ఎస్వి నాయకులు చంద్రశేఖర్, అంబాటి అఖిల్ పాల్గొన్నారు.



# రైతు భరోసా నిధుల జమపై సీఎం రేవంత్‌కు పాలాభిషేకం

మహేశ్వరం కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం చిన్న తుప్పర గ్రామంలో.. ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మహేశ్వరం మండలంలోని చిన్న తుప్పర గ్రామంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాల్లో నిధులు జమ కావడంతో మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్న లక్ష్మారెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కిహృదయపూర్వక ధన్యవాదాలు.తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఆధ్వర్యంలో.నిర్వహించగా,కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి ఆదిల్,రమేష్,రవికుమార్,సతీష్,హరికృష్ణ,రాజు,అశోక్,రాఘవేందర్ తదితరులుభారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# దివంగత నేత సాయి చందు విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్ ని విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే

పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి
ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి విజయ్ కుమార్





ఈనెల 29న అమరచింత గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మాజీ గిడ్డంగుల సంస్థ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు దివంగత నేత సాయి చందు విగ్రహావిష్కరణ వాల్పోస్టర్ని విడుదల చేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరిగి నియోజకవర్గ ప్రజలందరూ ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నా యొక్క మనవి అని అన్నారు, వారితో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు పరిగి పట్టణ వాసులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన మల్లెమానిగూడ గ్రామస్తులు

ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)









పరిగి నియోజకవర్గ, మల్లెమానీగుడా గ్రామానికి 11 %ఖఎ% , 24 గంటలు విద్యుత్తు ఏర్పాటు చేసిన సందర్భంగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కృషితో ఆనాడు పరిగి ఎమ్మెల్యేగా మహేష్ రెడ్డి ఉన్నప్పుడు ఎంతగానో సహకరించడం జరిగింది. నేడు ఆ కల నెరవేరింది కావున, గ్రామస్తులు మహేష్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి, మల్లెమానిగుడా మాజీ కౌన్సిలర్ మౌలానా ను సన్మానించారు, వారితో పాటు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సూర్యనారాయణ, రాములు, శ్రీశైలం, బందయ్య, కాజా, ఛురాన్, ముజ్జు,మోహిద్,అఖిల్ గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రైలు పట్టాలపై యువతి హల్‌చల్..నిలిచిన రైళ్లు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండలం నాగులపల్లి నుంచి శంకర్ పల్లి వెళ్లే మార్గంలో రైలు పట్టాలపై కారు నిలిపిన యువతి హల్‌చల్ చేసింది. గమనించిన నాగులపల్లి గ్రామస్థులు.. యువతి నడుపుతున్న కారును అడ్డుకునే ప్రయత్నం చేశారు. కానీ కారును రైలు పట్టాలపై వేగంగా నడుపుతూ ఆమె ముందుకు వెళ్లిపోయింది. దీంతో గ్రామస్థులు వెంటనే రైల్వే సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది సమాచారం మేరకు రంగంలోకి దిగిన రైల్వే అధికారులు.. ఆ మార్గంలో ప్రయాణించే రైల్వే పైలెట్లకు సమాచారం అందించారు.దీంతో ఆ మార్గంలో ప్రయాణిస్తున్న రైళ్లను నిలిపివేయగా.. కొన్ని గంటలపాటు రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో రైలులోని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు సదరు మహిళపై పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని.. రైలు పట్టాలపై కారు నిలిపిన మహిళను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కారుతోపాటు ఆమెను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆమెను పోలీసులు విచారిస్తున్నారు.పట్టాలపై కారు నడిపిన యువతిని రవికా సోనికాగా పోలీసులు గుర్తించారు. ఆమె స్వస్థలం ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో అని చెప్పారు. హైదరాబాద్‌లోని ఒక సంస్థలో ఆమె సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తుందన్నారు. కానీ ఇటీవల ఆమెను విధుల నుంచి తొలగించారని పేర్కొన్నారు. నాగులపల్లి- శంకర్‌పల్లి మధ్య సుమారు ఏడు కిలోమీటర్ల మేర రైలు పట్టాలపై ఆమె కారు నడిపిందన్నారు.అయితే ఆమె మద్యం సేవించడం లేదా డ్రగ్స్ తీసుకోవడం వల్ల ఈ విధంగా వ్యవహరించిందా? లేకుంటే మరేమైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అందుకోసం ఆమెను సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే రీల్స్ కోసమే ఆమె ఈ నిర్వాకానికి పాల్పడినట్లు సమాచారం. ఆమె చేసిన ఈ పని కారణంగా.. రెండు గంటలపాటు రైళ్లు ఆ మార్గంలో ఆగిపోయాయని పోలీసులు చెప్పారు..

# గ్రేడ్-3 నుండి గ్రేడ్-2 కమిషనర్‌గా పదోన్నతి పొందినహాలియామున్సిపల్ కమిషనర్ కి ఘన సన్మానం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్: 26




తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో ఇటీవల నిర్వహించిన పదోన్నతులు, బదిలీలలో భాగంగా హాలియా మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గ రెడ్డి గ్రేడ్-3 నుండి గ్రేడ్-2 కమిషనర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా, హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ మరియు మెప్మా సిబ్బంది వారి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ ని పుష్పగుచ్ఛాలతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనర్, తన పదవీ కాలంలో తీసుకున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసేవా పట్ల చూపిన నిబద్ధతను ప్రశంసిస్తూ సిబ్బంది అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీకి చెందిన అన్ని విభాగాల సిబ్బంది, మెప్మా సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు. కమిషనర్, అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, సంస్థ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని తెలిపారు.



## గంద్ర దంపతులకు బాలరాముడి చిత్ర పటాన్ని బహుకరించిన వీరాభిమాని.

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూన్ 26 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం సూర్యనాయక్ తండా గ్రామానికి చెందిన గంద్ర దంపతుల వీరాభిమాని తిరుపతి నాయక్ ఇటీవల సూర్యనాయక్ తండా నుండి అయోధ్య సైకిల్ యాత్ర ముగించుకొని వచ్చి ఈ రోజు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గంద్ర వెంకట రమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ గంద్ర జ్యోతి లను కలిసి వారికి బాలరాముడి చిత్ర పట్టాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా తనతో పాటు తిరుపతి పాదయాత్ర చేయడమే కాక, సూర్య నాయక్ తండా నుండి అయోధ్య సైకిల్ యాత్ర చేసి విజయవంతంగా పూర్తి చేసుకున్న తిరుపతి దంపతులను శాలువాతో సత్కరించారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 26 (ప్రజాగొంతుక) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో రూ.3,58,000/- చెక్కులను బాధిత కుటుంబాలకు అందించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. శేరిలింగంపల్లి నియోజకవర్గం అనేక డివిజన్ ప్రజలు అనారోగ్యం కారణంగా చికిత్స పొందిన అనంతరం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి గురువారం వారికి మంజూరైన చెక్కులను నియోజకవర్గ నాయకులతో కలిసి బాధితురాలికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,నియోజకవర్గ నాయకులు వీరేందర్ గౌడ్,మన్నేపల్లి సాంబశివరావు,శేఖర్ ముదిరాజ్,ఏకాంత్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు శ్రీమతి రేణుక,బాష్పాక యాదగిరి,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి కల్పన గౌడ్,,రాజేష్,విక్రమ్ చారి,రాంచందర్ గౌడ్,యలమంచి ఉదయ్ కిరణ్,రవి కుమార్ గౌడ్,సుధాకర్,లింగం,వెంకట్ రెడ్డి,వెంకన్న,తిరుపతి,నవీన్,శంకర్,వాసు,మధు,,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళలు తదితరలు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు నీ...

పరామర్శించిన సంపత్ కుమార్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 26 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం అయిజ మండలం పర్దీపురం గ్రామానికి చెందిన అడ్వకేట్ సురేష్ ను ఇటీవల కాలు విరిగి బాధపడుతుండటంతో ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఎ సంపత్ కుమార్ నేడు వారి ఇంటికి వెళ్ళి సురేష్ కి మనోధైర్యాన్నిచ్చి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీయడం జరిగింది.వీరి వెంట మార్కెట్ కమిటీ అధ్యక్షులు దొడ్డప్ప,దేవేంద్ర, మాజీ సర్పంచ్ నరసింహులు,తిమ్మోతి,తదితరులు ఉన్నారు.



## వైద్యులే లేని ఆయుర్వేద వైద్యశాల

-దర్శనమిస్తున్న ఖాలి కుర్చీలు -డిప్యూటేషన్ పై వెళ్లిన డాక్టర్ను తిరిగి నియమించాలి
వలిగొండ జూన్ 26 ప్రజా గొంతుక.ప్రతినిధి

వైద్యం చేయించుకుందామని ఆయుర్వేద వైద్యశాలకు వస్తే అక్కడ ఖాళీ కూర్చుని మాత్రమే దర్శనమిస్తున్నాయి అని బిజెపి మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలిగొండ మండలంలోని వర్కట్ పల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆయుర్వేద వైద్యశాల అక్కడ చుట్టుపక్కల ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయబడింది. కానీ అక్కడ ఉద్యోగంలో నియమించిన డాక్టర్ సబిత ఫార్మసిస్ట్ రేణుక అటెండర్ అబ్దుల్ విక్రమ్ లను భువనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి డిప్యూటేషన్ పై పంపించడం జరిగిందని వారన్నారు. వర్కట్పల్లి ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది గా నమోదు మరొక మండలంలో ఆరోగ్య కేంద్రంలో పనిచేయడం చాలా దారుణమని ఆయన వాపోయారు. డాక్టర్లు సిబ్బంది లేక తెరుచుకొని డోర్లు, ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. నరేంద్ర మోడీ పేద ప్రజలకు ఆయుర్వేద వైద్యం సులభతరం చేయడం కోసం ఎంపిక చేయబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఆయుర్వేద కేంద్రాలు ఇవ్వడం జరిగింది. కానీ ఇక్కడ ఉద్యోగం పొంది వేరే మండలంలో జిప్టేషన్ పై పనిచేయడం సరికాదని డిఎంహెచ్ఓ కి మీడియా ద్వారా ఒక ప్రకటనలో తెలిపారు. దీనిపై డిఎంహెచ్వో స్పందించి డిప్యూటేషన్ పై వెళ్లిన ఉద్యోగులను తిరిగి వర్కట్పల్లి వైద్యశాలలో నియమించాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల గ్రామ శాఖ ఆధ్వర్యంలో డిఎంహెచ్ఓ కార్యాలయం ముట్టడిస్తామని అక్కడ కూడా న్యాయం జరగకపోతే కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి మాజీ మండల అధ్యక్షుడు నాగేల్లి సుధాకర్ మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి, భూత అధ్యక్షులు రాజేశ్వర చారి, శ్రీశైలం , స్వామి కుమార్ స్వామి శ్రీనివాస్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పిస్తూ..

-ఉత్తమ ఫలితాల కోసం ఉపాధ్యాయులు నిబద్ధతతో బోధన చేయాలని,-జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంతోష్ కుమార్ అన్నారు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 26( ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని అమరవాయి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని తరగతులు, ల్యాబ్,మెస్, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి విద్యాసామర్థ్యాన్ని పరిశీలించారు,వారికి బోధన సులభంగా అర్థమయ్యేలా స్పష్టంగా బోధించాలంటూ ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పూర్తి స్థాయిలో ఉండాలని తెలిపారు. ప్రతి విద్యార్థి యూనిఫారమ్‌లో ఉండాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా చదువుకోవడానికి అవసరమైన అన్ని మౌలిక వసతులు పాఠశాలలో ఉండాలన్నారు. స్మార్ట్ బోర్డుల ద్వారా బోధన కొనసాగుతున్న తీరును పరిశీలించారు.స్మార్ట్ బోర్డులను ఉపయోగిస్తూ ప్రతి రోజు పాఠాలు జరిగేలా చూడాలని ఆయన సూచించారు. సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లో విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పాఠ్యాంశాలను అభ్యసిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని విషయాలను సులభంగా అర్థం చేసుకునేలా, చురుకుగా పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలన్నారు. నూతన సాంకేతికతను బోధనలో సమర్థవంతంగా వినియోగించడం అవసరమని కలెక్టర్ సూచించారు. గోడపై మధ్యాహ్న భోజన మెనూను ఆకర్షణీయంగా చిత్రించిన ఉపాధ్యాయుడిని కలెక్టర్ ప్రశంసించారు.విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు మెనూ ప్రకారం ప్రతి రోజు పౌష్టికాహారం ఇవ్వాలని,భోజనపదార్థాలు నాణ్యంగాఉండేలాచూడాలన్నారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,పాఠశాలలో విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ,పాఠశాల ఫలితాలు మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ అందరూ కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సురేష్, ప్రిన్సిపాల్ నరేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 27 జూన్ 2025



## వీడిన సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసు

8 మంది నిందితులు అరెస్టు కారు, 2-ఎరుకలి కొడవల్లు,1 కత్తి, రూ 1,20,000 రూపాయల నగదు స్వాధీనం 10 మొబైల్ పోన్ లు, జీపీఎస్ ట్రాకర్ స్వాధీనం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 26 (ప్రజా గొంతుక ):

తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన నవ వరుడు తేజేశ్వర్ హత్య కేసు ను జోగుళాంబ గద్వాల జిల్లా పోలీసులు చేధించారు. తన అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని కట్టుకున్న భార్య ఐశ్వర్య, ప్రియుడు తిరుమల్ రావు కలిసి తేజేశ్వర్ ను సుఫారీ గ్యాంగ్ తో మర్డర్ చేయించినట్లు పోలీసులు దర్యాప్తులో తేలింది. దీంతో 8మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

## పల్లా త్వరగా కోలుకోవాలని చెరువుగట్టులో ప్రత్యేక పూజలు

### నిర్వహించిన మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత , ఆపద బంధువుడు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యం తో కోలుకొని ప్రజల్లోకి రావాలని ఆ దేవుడి ఆశీస్సులు ఉండాలని నల్లగొండ జిల్లా చెరువుగట్టు లో దేవునికి ప్రత్యేక పూజలను బచ్చన్నపేట మండల మాజీ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని ఆ దేవుడి ఆశీస్సులు వారికి ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.

## సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి

### తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ నాయక్



ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)పరిగి నియోజకవర్గ, సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ల మరియు గ్రామ పంచాయతీలు మాట నిలబెట్టుకోవాలని, బంజారాలకు సంబంధించిన సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండు చేస్తూ ఈ హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సదస్సును విజయవంతం చేసి ఆయన కోరారు. అదేవిధంగా స్థానిక ఎన్నికల్లో యువతకు స్థానం కనిపించాలి గ్రామాలు మరియు ప్రతి ప్రాంతంలో ప్రజలకు ఎలాంటి లోటు లేకుండా ఈ సంఘం ద్వారా కాని రాజకీయ బృందం ద్వారా కానీ ఏ పార్టీకి అయినా అనుకూలంగా ఉండి గ్రామాల్లో అభివృద్ధి చేయాలని మనస్పూర్తిగా కోరుకుంటూ గతంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమై సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను 26 జూన్ తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులుగా మోహన్ నాయక్ చిన్న మారుమూల ప్రాంతం నుండి రాష్ట్ర స్థాయికి పదవీ దక్కించుకున్న ఘనత వారికి దక్కింది.మోహన్ నాయక్ వారికి సపోర్ట్ చేసి మండల నాయకులు కానీ జిల్లా నాయకులు కానీ రాష్ట్ర నాయకులు కానీ నాకు సపోర్ట్ చేసినటువంటి ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను అని వారు మనస్పూర్తిగా కోరుకోవడం జరిగింది.

## ప్రభుత్వ నిబంధనలు పాటించాలి



ప్రజాగొంతుక /పాపన్నపేట, జూన్ 26ప్రభుత్వం సూచించిన పుస్తకాలను ప్రైవేటు పాఠశాలలో ఉపయోగించాలని మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి అన్నారు.గురువారం పాపన్నపేట లోని ఓ ప్రైవేట్ పాఠశాలను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు.పాఠశాల యాజమాన్యం ట్రాన్స్ పోర్ట్ బస్సులకు ఫిట్ నెస్ సర్టిఫికెట్,లైసెన్స్ కలిగి వున్నా డ్రైవర్ ఉండేలా జాగ్రత్తలు పాటించాలన్నారు.ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ ఉండాలన్నారు.పలు రికార్డులను పరిశీలించి వారికి తగు సూచనలు చేశారు.



## రిజర్వేషన్ పితామహుడు రాజ శ్రీ ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గంలోని పాల సీతలికరణ కేంద్రంలో, ఛత్రపతి సాహు మహారాజ్ 151 వ జయంతిని ఘనంగా నిర్వహించారు ప్రజా సంఘాల అధ్వర్యంలో జయంతి ని ఉద్యేసించి గోవింద్ నాయక్ మాట్లాడుతూ,మహారాష్ట్ర లోని కొల్లాహపూర్ సంస్థనంలో జూన్ 26 1874 నా జన్మించారు తన సంస్థనంలో మొట్ట మొదట ఘనతంత్ర ప్రజాస్వామిక ప్రాతినిధ్య భాగస్వమ్యానికి చట్టం చేసి నా మహానుభావుడు సాహుమహారాజ్ 1902 జులై 26 నా దేశంలో మొదటి సారిగా 50% శాతం రిజర్వేషన్ అమలు చేసి సామజిక చరిత్ర సృష్టించారు, అప్పటికే దేశంలో మనువాద బ్రాహ్మణ రాజ్యాంగం ములనివాసి బహుజనులకు విద్య ఉద్యోగంలో భాగస్వమ్యం నిరకరించింది కానీ సాహుమహారాజ్ మాత్రం తన రాజ్యంలో కొల్లాహపూర్ సంస్థానంలో అన్ని సామజిక పిడిత కులాలకు జనాభా,ఆధారంగాసమాన హక్కులు అధికారాలు కల్పించారు మత మైనారిటీ లకు కూడా వారి జనాభానుసారంగా వారికీ హక్కులు కల్పించారు ఛత్రపతి సాహుమహారాజ్ కాబ్బటి యూవత మహనీయుల ఆశయాల సాధన వైపు అడుగులు వెయ్యాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, వ్యవసాయ కార్మిక సంగం జిల్లా ఉపాధ్యక్షులు సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు పి. రఘురామ్, రాంచందర్, బాలు, బాలరాజ్, మాణిక్యం, ప్రశాంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజా గొంతుక సికింద్రాబాద్ జూన్ 26 :అప్ప స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చిక్కడపల్లి డివిజన్లో చిక్కడపల్లి పోలీస్ సహకారంతో అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినం ను పురస్కరించుకొని చిక్కడపల్లి ఇన్స్పెక్టర్ రాజు నాయక్ ముఖ్యఅతిథిగా అప్ప స్వచ్ఛంద సంస్థ వివిధ స్థానిక స్వచ్ఛంద సంస్థల యువతి యువకులు పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్ నుండి గ్రంథాలయం వరకు మహా ర్యాలీ నిర్వహించడం జరిగినది మత్తు పదార్థాలు వద్దు మన ఆరోగ్యమే ముద్దు మత్తు పదార్థాలను మానేద్దాం మన ఆరోగ్యాన్ని కాపాడుదాం ఆరోగ్యమే మహాభాగ్యం అనే నిదానాలతో ఓరి తీస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రాజు నాయక్ మాట్లాడుతూ నేటి యువతలో ప్రతి వంద మందిలో పదిమంది యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని నేటి యువత తమ లక్షణాలను నెరవేర్చాలంటే ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ రహిత సమాజం చేయడమే ఉద్దేశంతో ఎక్కడ గాని గాంజా కోకఇన్ మత్తు మత్తు సిరప్ సిగరెట్లలో గుట్కాలు మత్తు చాక్లెట్లు యువత ఎవరైనా వాడుతుంటే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని మరియు1446 గాని 1908 గాని ఉచిత కాల్ చేయండి అని అన్నారు నేటి యువత ఆరోగ్యమే రేపు మన రాష్ట్ర అభివృద్ధికి దోహత పడుతుందని అన్నారు తదనంతరం కార్యక్రమంలో సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ బసవరాజు మాట్లాడుతూ అప్ప స్వచ్ఛంద సంస్థ ద్వారా యువతలో మార్పు రావాలని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని ఈ కార్యక్రమాలే కాకుండా వెనుకబడిన ఏరియాలలో పిల్లలని బడిలో చేర్పిస్తూ బస్తీలలో ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ మా అప్ప స్వచ్ఛంద సంస్థ ఎన్నో సహాయ సహకార కార్యక్రమాలు చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో చిక్కడపల్లి డిప్యూటీ ఇన్స్పెక్టర్ శంకర్ సబ్ ఇన్స్పెక్టర్ అభిలాష్ జంగయ్య శివ ప్రసాద్ గంగాధర్ అప్ప స్వచ్ఛంద ప్రతినిధులు మంజుల రాజేశ్వరి శోభ ఇందిరా మల్లిక రెసిడెన్షియల్ వెల్ఫేర్ ప్రతినిధి శ్రీలత పిఎస్ కమిటీ సభ్యుడు కాదిల్ మల్లేష్ జనని ఫౌండేషన్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## రోడ్డు పనులకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన

### పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి,కార్పొరేట్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,ప్రతినిధి, జూన్ 27 (ప్రజాగొంతుక) : చందానగర్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్ పూర్ వరకు రూ. 45 కోట్ల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే 2.7 %ఖవీ% పొడవుతో 4 లేన్ రహదారి విస్తరణ, 2 లేన్ సర్వీస్ రహదారి విస్తరణ పనులకు ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, రాగం నాగేందర్ యాదవ్, డీసీ మోహన్ రెడ్డిలతో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.1650 కోట్ల నిధులు మంజూరు చేశారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని, శేరిలింగంపల్లి నియోజకవర్గంను అగ్రభాగాన నిలబెడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్స్ అధికారులు ఎస్ఈ శ్రీ లక్ష్మీ, ఈఈ నామ్యా, డీఈ హరీష్ బాబు, ఏఈ శివ కృష్ణ యాదవ్, మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు నాయకులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలను యువత పారదోలాలి..... హాలియా సీఐ, ఎస్ఐ

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:26మాదకద్రవ్యాల పట్ల చైతన్యవంతంగా ఉండి యువత పారదొలాలని హాలియా సిఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి, ఎస్సై సాయి ప్రశాంత్ లు అన్నారు. గురువారం హాలియాలో మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు లోను కాకుండా వ్యవహరించాలని, గ్రామాల్లో, మీ పరిసరాల్లో ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడుతున్న అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందించి మాదక ద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలని సూచించారు. వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, కుందూరు వెంకటరెడ్డి, ఎంఈఓ గుండా కృష్ణమూర్తి, ఎక్సైంజ్ సీఐ కల్పన, ఎస్సై సంపత్ కుమార్, కస్తూర్బా ప్రిన్సిపాల్ హైమావతి, కట్టబోయిన అనిల్ కుమార్, గౌనీ రాజా రమేష్ యాదవ్, వర వెంకటరెడ్డి, పోశం శ్రీనివాస్ గౌడ్, నల్లబోతు వెంకటయ్య, భాను ప్రకాష్ రెడ్డి, కోట నాగిరెడ్డి, జూపల్లి శ్రీనివాస్, మదన్ రెడ్డి, ఎడవెల్లి రాంబాబు, కాతోజు ఎల్లయ్య చారి, తదితరులు పాల్గొన్నారు.






## సోషల్ మీడియా స్నేహాలతో జాగ్రత్తగా ఉండండి........

### .సాయి ప్రశాంత్ ..సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్..హాలియా




(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో :జూన్: 26 సోషల్ మీడియా స్నేహాలతో జాగ్రత్తగా ఉండండి.ఆకర్షించే మాటలను నమ్మి మీ వ్యక్తిగత వివరాలు చెప్పొద్దు.ఫోటోలు, వీడియోలు అస్సలు పంపించొద్దు. సోషల్మీడియాలో ఫేక్ ప్రొఫైల్స్‌తో సైబర్ మోసగాళ్లు మిమ్మల్ని ఆకర్షిస్తారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే రిక్వెస్టులను యాక్సెప్ట్ చేయొద్దు.

## రైతు పక్షపాతి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):రైతు పక్షపాది కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం ధ్యేయంగా కృషి చేస్తుందని మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ అన్నారు అయన ఎన్టీఆర్ నగర్ లో మీడియాతో మాట్లాడారు ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజ్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు అడుప మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక ఉంతంత మాత్రంగా ఉన్న తెలంగాణ ప్రభుత్వంలో తొమ్మిది రోజుల్లో 70 లక్షలు రైతుల ఖాతాల్లో 9వేల కోట్ల జమ చేసి రైతులకు పంట పెట్టుబడి సహాయం ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కు కృతజ్ఞతలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశం...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (ప్రజా గొంతుక ): గద్వాల నియోజకవర్గం లో మల్దకల్ మండల కేంద్రము లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన వారికి అర్హులైన ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ కుమార్ హాజరయ్యారు.ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందించడం జరిగింది.ఎమ్మెల్యే కి జిల్లా కలెక్టర్కి, గ్రామ మాజీ ఎంపీపీ, పిఎసిఎస్ ఛైర్మన్ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లో భాగంగా ఇప్పటికే రెండు గ్యారెంటీ లను పూర్తి చేయడం జరిగింది. మహిళా ఫ్రీ, 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతులకు రైతు రుణమాఫీ రైతు బంధు, రేషన్ కార్డులు, సన్న బియ్యం అందించడం జరుగుతుంది. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు సొంత ఇంటి లేక కూలి గుడిసెలో నివసిస్తున్న వారికి ప్రభుత్వము ఐదు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఇందిరమ్మ ఇల్లు ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లును కట్టించి ప్రతి ఒక్క పేద ప్రజల సొంతింటి కలను ఇందిరమ్మ ఇల్లు తోనే సాధ్యమవుతుందని తెలిపారు. గద్వాల నియోజకవర్గ లో మొదటి విడతగా 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగింది . ఇందులో మల్దకల్ మండలానికి 480 ఇండ్లను కేటాయించడంతో ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చు కోడానికి ఇందిరమ్మ ఇళ్లు పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవడానికి ప్రభుత్వము కృషి చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా సాయ శక్తుల కృషి చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు.ఎవరు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. గద్వాల నియోజకవర్గ

అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం నేను ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం జరిగింది. నన్ను ఆశీర్వదించి గెలిపించిన ప్రజలందరి కొరకు అభివృద్ధి కొరకు గద్వాల నియోజకవర్గ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి గారితో కలిసి ప్రభుత్వంలో భాగస్వాములు కావాలని జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో కూలి గుడిసె లేకుండా చేయాలని ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లలో ప్రతి నియోజకవర్గానికి 3500 మంజూరు చేయడం జరిగింది. ప్రతి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లలో ఐదు లక్షల రూపాయల ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని తెలిపారు. గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండలం ఇందిరమ్మ ఇల్లు ద్వారా మంజూరైన వారు త్వరగా ఇంటి నిర్మాణము పనులను ప్రారంభించాలి మంజూరైన పత్రములోని ప్రతి ఒక్క విషయంలో తెలపడం జరుగుతుంది కాబట్టి 45 రోజులోపు ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించాలి ప్రారంభించిన వారికి ప్రభుత్వం విడుదలవారీగా డబ్బులను వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుంది అదేవిధంగా రానివారికి కూడా ప్రభుత్వం త్వరలోనే రెండో విడతలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కొరకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ మాజీ ఎంపీపీలు రాజారెడ్డి విజయ్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, పిఎసిఎస్ వైస్ చైర్మన్ విష్ణు, జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి , మధుసూదన్ రెడ్డి,సీతారాం రెడ్డి, సత్యం రెడ్డి, నాయకులు అజయ్,చక్రధర్ రెడ్డి, వెంకటన్న, తూం కృష్ణ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, భారత్ రెడ్డి, నరసింహ రెడ్డి, ఆంజనేయులు, శివారెడ్డి, పురుషోత్తం రెడ్డి, వీరేష్ నాయక్, సవారన్న, ప్రతాప్, రాజు , నర్సింహులు, లక్ష్మన్న,మధు నాయకి, నరేందర్, నారాయణ, జీవన్ రెడ్డి, జయరాములు, రాముడు, రాధాకృష్ణారెడ్డి, ఎల్లప్ప ,పరశురాముడు ప్రవీణ్, మహేష్, తిమ్మప్ప, రాంగోపాల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తైక్వాండో అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా రాజపురం రాజు

తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ,జనరల్ సెక్రటరీ వహజ్ అలీ చేతుల మీదుగా నియామక పత్రం అందజేత.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): హైదరాబాద్ కర్మాంగాట్ లోని తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో తేదీ 26 జూన్ 2025 న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ ,మరియు జనరల్ సెక్రటరీ వహజ్ అలీ చేతుల మీదుగా తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ వికారాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీగా రాజపురం రాజును నియమిస్తూ అధికారిక పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మారుతి వరప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నాపైన నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాకు ఇచ్చిన ఈ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ జిల్లా లో తైక్వాండో క్రీడ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తానని తెలియజేశరు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.




## మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటియుసి పిలుపు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగుల హక్కుల సాధన కై నిర్వహించే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటియుసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ పిలుపునిచ్చారు.హనుమకొండ డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అల్లం అప్పయ్యకి సమ్మె నోటీసు అంద చేసిన జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా 2025 జులై 09న దేశ వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగుల హక్కుల సాధన కై నిర్వహించే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పిలుపునిచ్చారు.హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అల్లం అప్పయ్యకు సమ్మె నోటీసును అందజేశారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ మాట్లాడుతూ ...నేషనల్ హెల్త్ మిషన్(ఎన్. హెచ్ ఎం) లో 78 రకాల క్యాడర్స్ లో పనిచేస్తున్నారని వారందరికీ ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ఉద్యోగులకు కనీస వేతనం 26 వేలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక, ఉద్యోగుల సమస్యల పైన శాశ్వత పరిష్కారం కొరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మియాపురం గోవర్ధన్ , యోగానంద చారి పరికిరాల రమేష్ , జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల విష్ణుమూర్తి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఆచంట అభిషేక్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 26 (ప్రజా గొంతుక ):జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను అమలు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ధరూర్ మండల ప్రధాన కార్యదర్శి దేవన్న అన్నారు. ధరూర్ మండల పరిధిలోని సోంపురంలో గురువారం రిజర్వేషన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ 151వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వము జనాభా లెక్కలను చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను కల్పించాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను అమలు చేపట్టిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ లను విడుదల చేయాలన్నారు. రిజర్వేషన్లను పెంచకుండా కాలయాపన చేయడం తగదని అన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను 10 శాతానికి పెంచిన కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ.. బీసీలకు ఎందుకు రిజర్వేషన్లను పెంచడం లేదన్నారు. భారత రాజ్యాంగంలో ప్రవేశపెట్టిన రిజర్వేషన్లను పరోక్షంగా కేంద్ర ప్రభుత్వము రద్దు చేయాలని కుట్రలు పడుతుందన్నారు. దేశంలోని బహుజన సమాజం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కుట్రలను ఎప్పటికప్పుడు పసిగడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సిల్క్ శాలువాలు వదు - చేనేత శాలువాలు వాడండి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ తనను కలవడానికి వచ్చే వాళ్ళు , తనకు శాలువాలు కప్పాలనుకునే వాళ్ళు సిల్క్ శాలువాలు తీసుకురాకుండా చేనేత శాలువాలతో రావాలని మునుగోడు నియోజకవర్గ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం లో నేతన్నల తయారచేసే చేనేత శాలువాలను మాత్రమే తీసుకురావాలని అన్నారు. మునుగోడు నియోజకవర్గం లో ఎంతోమంది నేతన్నలు నేత పని పై ఆధారపడి జీవిస్తున్నారని, నేతన్నలు నేసే శాలువాలు తీసుకోవడం వల్ల వారికి ఉపాధి కల్పించిన వాళ్లమవుతామని అన్నారు. ఈరోజు నుండి తన దగ్గరికి వచ్చే ప్రతి ఒక్కరు కూడా వ్ మునుగోడు నియోజకవర్గ చేనేత కుటుంబాలు నేసే శాలువాలు మాత్రమే తీసుకురావాలని పిలుపునిచ్చారు

## వెంకటాపురం వెళ్లే ప్రధాన రహదారిలో వేయిల లారీలకు పర్మిషన్ ఇచ్చారా.ముసలి సతీష్





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో నుండి వెంకటాపురం వెళ్లే ప్రధాన రహదారిలో వేయిల లారీలు రోడ్లపైన నిలిచిపోయి ఉన్నాయి.ఈ రోడ్లు ఏమైనా రేసింగ్ కాంట్రాక్టర్ల బాబులయా,రోడ్ల మీద వేయిల లారీలకు జిల్లా అధికారులు పర్మిషన్ ఇచ్చారా, న్యూ డెమోక్రసీ నేత ముసలి సతీష్ చర్ల మండలం నుండి వెంకటాపురం వెళ్లే ప్రధాన రహదారి కత్తిగూడెంలో వేయిల లారీలు నిలిచిపోయి.వెంకటాపురం నుండి భద్రాచలం కు వెళ్లే అంబులెన్స్ రెండు గంటలు సేపు ట్రాఫిక్ లో ఇరుక్కుపోయి అవస్థలకు గురిఅయ్యింది అందులో గర్భవతి నొప్పులతో బాధపడుతుంటే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించారని లిసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు.గత నెల రోజులుగా వేయిల లారీలు రోడ్డుకు సగభాగంలో నిలిపివేసి ఉంచారు.చర్ల నుండి వెళ్లే లారీలు వెంకటాపురం నుంచి వచ్చే వెహికల్స్ ఎదురెదురుగా రావడం వలన గంటలు గంటలు ట్రాఫిక్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుఒకపక్క తూర్పాక బ్రిడ్జి కూలిపోయి ఏడు నెలలు అవుతుంది దానికి ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు శంకుస్థాపన చేశారు గాని దాని పనులు మొదలు పెట్టకుండానే పక్కన వేరే దారిలో నుండి వేల ఇసుక లారీలను తిప్పుతూనే ఉన్నారు. మరోపక్క ఆలు బాకా కల్లో ఏకన్న గూడెం దగ్గర కుంగిపోయి నాలుగు నెలలు అవుతుంది కానీ ఇంతవరకు అక్కడ బ్రిడ్జి పనులు మాత్రం మొదలు పెట్టకుండానే పక్కనుండి మట్టి రోడ్డు పోసి లారీలను పంపుతున్నారు.ఈ రెండు బిడ్జిలు కట్టకుండా లారీలు తిరిగితే ఉద్యమాలు తప్పవని చెప్పి న్యూ డెమోక్రసీ పార్టీ.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి...




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 26 (ప్రజా గొంతుక ):జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ మండల కేంద్రంలోని నేడు మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒకటి రెండు ఆధ్వర్యంలో డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంపై మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణా మాలపై ప్రజలలో అవగాహన పెంపొం దించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణా మాలను విద్యార్థులు గుర్తించి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు. మత్తుపదార్థాలు అమ్మే వారి గురించి సమాచారం అందించడం పౌరుల బాధ్యతగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిఓరామాంజనేయులు గౌడ్ అధ్యాపకులు గోవర్ధన్ శెట్టి మాధురి బాలకృష్ణ నీలవేణి సుధాకర్ టీచింగ్ స్టాఫ్ శ్రీనివాసులు హనుమంతు విద్యార్థులు పాల్గొన్నారు.

## వాట్సాప్ స్టేటస్ తో చిరు సహాయం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్: 26



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం మధారిగూడేం గ్రామనికి చెందిన అమీర్అలి మిర్యాలగూడలో గత పన్నేండు సంవత్సరాలుగా హౌస్ పెయింటర్ గా పనిచేస్తూ,పలురకాల సేవా కార్యక్రమాలతో సమాజసేవలో యువతకి మార్గదర్శకంగా ఉండటం అభినందనీయం చలికాలం లో షటర్స్ ముందు పడుకునే వృద్ధులకు దుప్పట్లు, బోజనం, అందిస్తూ తాను సహాయం చేయ్యడమే కాకుండా తన మిత్రులని సమాజసేవలో ప్రోత్సహిస్తూ ఎండకాలంలో బాటసారులకు ప్రయాణికులకూ మజ్జిగ పంపిణీ చేయడంఆనారోగ్యం తో భాదపడుతున్న నిరుపేద కుటుంబాలకు సహాయం చేసే సంకల్పం తో తన వాట్సాప్ స్టేటస్ ద్వారా మిత్రులు శ్రేయోభిలాషుల సహకారంతో బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించటం అత్యవసర సమయంలో బ్లడ్ కావాలి అంటే రక్తదాత సుఖీభవ గ్రూప్ ద్వారా రక్తదానం చేయిస్తూ రక్తదానం మీద ఆవగాహన కల్పిస్తూ తలసేమియ వ్యాధి భాదితుల సహాయార్థం బ్లడ్ క్యాంపు నిర్వహించడం గవర్నమెంట్ విద్యార్థులని ప్రోత్సహిస్తూ,నోట్ బుక్స్,అందిస్తూన్న అమీర్అలి మాట్లాడుతూ తన సేవ కార్యక్రమాలులో తనకి సహకరించే పెయింటర్ మిత్రులు సోషల్ మీడియా మిత్రులు శ్రేయోభిలాషులందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారుశ్రమ మన ఆయుధం సేవ మన లక్ష్యం అనే నినాదం తోపన్నేండు సంవత్సరాలుగా నాకు తోచిన సహాయం నా స్థాయిమేరకూ చేయడం సాటీ మనిషికి సహాయం అందిస్తే కలిగే ఆత్మ సంతృప్తి వెలకట్టలేనిది భవిష్యత్తులో మన అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మీ అందరి సహకారంతో సేవ కార్యక్రమాలు చేసేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని అన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 27 జూన్ 2025

# పాటుకాలువ తవ్వకాలు... కొనుగోలు చేసిన భూమే కోల్పోయారు!

## అధికారుల చర్యలతో రైతులకు లాభం - బాధితులకు నష్టం... న్యాయం కోసం కన్నీటి వినతి



షాద్ నగర్, జూన్ 26(ప్రజా గొంతుక): కేశంపేట లోని లింగం ధన గ్రామ సర్వే నం. 55లో పాటుకాలువ పునరుద్ధరణ పేరుతో చేపట్టిన తవ్వకాలతో గ్రామంలో కలకలం రేగింది. బుధవారం ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు పోలీసుల పహారాతో కలసి పాటుకాలువను సుమారు 60 మీటర్ల మేర పునరుద్ధరించారు. కాలువ పాత రూట్‌లో లేదన్న ఆరోపణలు, కొందరి భూములకే నష్టం రావడంపై బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పాత రూట్ వదిలి కొత్తదారిలో తవ్వకాలు?గ్రామస్థుల ఫిర్యాదుల మేరకు కాలువ పునరుద్ధరణ చేపట్టినట్టు ఇరిగేషన్ ఏఈఈ ఫసీహా తెలిపారు. అయితే పాటుకాలువ అసలు దారిని వదిలి కొంతమంది ప్ర???శాలి నేతల భూములను దాటి వెళ్లకుండా, వీళ్ల ఒత్తిడితో ఇతరుల భూముల్లోనే తవ్వారని రైతులు ఆరోపిస్తున్నారు.భూమిని కొనుగోలు చేసిన వారే నష్టంలో,తాము రూ.12 లక్షలు వెచ్చించి 6 గుంటల భూమిని కొనుగోలు చేశామని, ఇప్పుడు అందులో 3 గుంటలు పాటుకాలువ పేరిట తీసేసారని కుమ్మరి రంగమ్మ, కుమ్మరి పద్మమ్మలు కన్నీటి పర్యంతమయ్యారు. “మా పొలానికి దారి లేక వేరే చోట భూమి కొనుగోలు చేశాం. ఇప్పుడు అదే భూమిలో కాలువ తవ్వారు. ఇది మా జీవితంలో తీరని నష్టం. అధికారుల నిర్ణయం వెనుక ప్రబలుల ఒత్తిడే ఉందని మేము నమ్ముతున్నాం” అంటూ బాధితులు వాపోతున్నారు. అధికారుల వద్ద ఆర్థిక న్యాయం చేయాలంటూ వేడుకున్నారు. కాలువ వచ్చినా కొందరికే లాభంపాటుకాలువ పునరుద్ధరణతో కొంతమంది రైతులకు సాగునీటి వసతి పెరుగుతుందని, పంటలకు మేలు జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. కానీ ఇదే సమయంలో కొంతమంది రైతులపై తీవ్ర భూనష్టం తలెత్తిందని స్థానికులు చెబుతున్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నివేదిత, ఇరిగేషన్ అధికారి తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఇప్పుడీ అంశం చర్చనీయాంశంగా మారింది.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేద ప్రజలపై భారం పడొద్దు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేద ప్రజలకి ఆర్థిక భారం పడకుండా చూడాలని క్రషర్ యజమానులను కోరారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు లోని క్యాంపు కార్యాలయం లో మునుగోడు మండలానికి చెందిన పలు గ్రామాల కు చెందిన ఇందిరమ్మ ఇల్లులు మంజూరైన లబ్దిదారులు కలిసి స్థానికంగా వున్న వాగుల నుండే ఉచితంగా ఇసుకను తీసుకునే విదంగా అనుమతులు ఇప్పించాలని గౌరవ ఎమ్మెల్యే ని కోరారు. వెంటనే మైనింగ్ అధికారులు, కలెక్టర్ తో మాట్లాడి అనుమతులు ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే చెప్పిన విదంగానే అనుమతులు ఇస్తామని అధికారులు ఫోన్ లో తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమయ్యే కంకర (కాంక్రీట్ లో ఉపయోగించే చిన్న సైజు రాయి) ను తక్కువ ధరకు ఇవ్వాలని క్రషర్ యజమానులను సైతం కోరారు.. మానవత దృక్పథంతో ఈ పని చేయండని గౌరవ ఎమ్మెల్యే కోరిన వెను వెంటనే క్రషర్ యజమానులు కూడా తమవంతుగా ధరలు తగ్గిస్తామని చెప్పారు.

మరో వైపు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న సిమెంట్ పరిశ్రమల యజమానులతో కూడా మాట్లాడి ఇందిరమ్మ ఇల్లులు నిర్మించుకునే పేదవారికి తక్కువ ధరకు సిమెంటు లభించేలా ప్రయత్నిస్తాన ని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు.గత పది సంవత్సరాలుగా పేదవారు సొంతింటి కలకు దూరంగా ఉన్నారని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేశామని ఆ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం వైపు నుండి వచ్చే నిధులతోపాటు, పేద ప్రజలపై ఆర్థిక భారం పడకుండా ఉచితంగా ఇసుక ఇవ్వడంతో పాటు, నిర్మాణానికి అవసరమయ్యే మెటీరియల్ కాస్ట్ తగ్గించే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు.




# రైతన్నల కష్టానికి గౌరవం ఇచ్చిన సీఎం రేవంత్”



షాద్ నగర్. జూన్ 26.(ప్రజా గొంతుక :శంషాబాద్ లో,రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి రూ.9,000 కోట్ల పంట పెట్టుబడి సాయం నేరుగా జమ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం పల్లెప్రాంతాల్లో పండుగ వాతావరణాన్ని తెచ్చింది. శంషాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ, రైతు సంక్షేమానికి నిదర్శనమంటూ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ మాటల కంటే చేతలే గొప్పవి. రైతన్నకు గౌరవం ఇచ్చే పాలన ఇదే. మట్టివాడిని దైవంగా చూసే దృక్పథమే ఈ ప్రభుత్వానికి ఉంది” అని పేర్కొన్నారు.అలాగే మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ అన్నారు.రైతన్న కష్టానికి ప్రభుత్వ మద్దతే గట్టి భరోసా. ఇది నాటిన ప్రతి విత్తనంలో నమ్మకాన్ని నాటిన చర్య” అన్నారు.వేదికపై రైతులకు ఘనంగా సన్మానాలు జరిపారు. పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు హాజరై,“మన ఖాతాలోకి నేరుగా సాయం రావడం ఇదే మొదటిసారి. అప్పుల నుంచి ఊరట, పంటలతో భవిష్యత్తు ఆశాజనకం అయింది” అని ఆనందం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి శేఖర్, సులోచన, గణేష్ నాయక్, కారుకొండ రమేష్, నరసింహ ముదిరాజ్, రవీందర్ నాయక్, నేరటి నరసింహ, శేఖర్ గుప్తా, భాస్కర్ రెడ్డి, సర్పంచ్ రాముల నాయక్, బిర్లా కృష్ణ, లింగం గౌడ్, మల్లేశ్ యాదవ్, ఉమా మహేశ్వర్, శ్రీనివాస్ యాదవ్, రాకేష్, పాండు యాదవ్, ఇంద్రసేన, ఇమ్రాన్, అభిషేక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.వేదిక నిండా “జై రైతన్న %–% జై పాలన” నినాదాలు మార్మోగాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సహాయం ద్వారా రైతులకు ఊపిరి పీల్చుకున్నట్టయిందని నేతలు పేర్కొన్నారు.

# కాసాల గ్రామ శివారు లో గుర్తుతెలియని శవం లభ్యం..



ప్రజాగొంతుక : హత్నూరగుర్తుతెలియని మగ శవం లభ్యం మైన సంఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి వివరాలు ఇలా ఉన్నాయి హత్నూర మండల పరిధిలో కాసాల గ్రామ శివారు లోని గల ఇప్పలకుంటలో గుర్తుతెలియని మగ వ్యక్తి శవం కాలిపోయి స్థితిలో లభ్యమైనట్లు ఎస్సై తెలిపారు, మగ వ్యక్తి వయసు సుమారు 20 నుండి 30 సంవత్సరాల వయసు ఉన్నట్లు గుర్తించమని తెలిపారు, అదేవిధంగా మృతుని వంటిపై గ్రే కలర్ జీన్స్ ప్యాంటు, కుడి చేతికి వెండి కడియం వేసుకొని ఉన్నట్లు గుర్తించమన్నారు,, ఎవరైనా ఈ వ్యక్తిని గుర్తించినట్లయితే హత్నూర పోలీస్ స్టేషన్ కి 8712661845,8712656752,8712656730, నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు,

# విద్యుత్ షాక్ తో ఆవు మృతి



గండీడ్ జూన్ 26 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం విద్యుత్ షాక్ కు గురై ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని రంగారెడ్డి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. రైతు మేకల నాగయ్య తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారుజామున ఆవు కట్టివేసిన తాడు తెంపుకొని మేత కోసం వెళ్లి ట్రాన్స్ఫార్మర్ దగ్గర కరెంట్ షాక్ కు గురై అక్కడికక్కడే మరణించిందని, ఆవులని పెంచుకొని వాటినే జీవనాధారం చేసుకుని బ్రతుకుతున్నామని, ఆవు విలువ 70 వేల రూపాయల వరకు ఉంటుందని ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం అందజేయాలని రైతు నాగయ్య కోరారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ






గండీడ్ జూన్ 26మహబూబ్ నగర్ జిల్లాగండీడ్ మండలంలోని రుసంపల్లి గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్లుగా పనిచేస్తున్న ముగ్గురు కార్మికులకు రెండు జతల దుస్తులను అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నరోత్తం రెడ్డి సహకారంతో గ్రామపంచాయతీ సిబ్బందికి అందజేసిన గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన నరోత్తం రెడ్డి గారు అమెరికాలో ఉద్యోగం చేస్తూ గ్రామంలో ఎవరికి ఆపద వచ్చిన సహాయం చేస్తూ గ్రామంలో సేవా కార్యక్రమాలు చేపడుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయడంతో గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# చెత్తను రీసైకిల్ చేసి వస్తువులను తయారు చేయడం భేష్..




ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్జమ్మికుంట చెత్త చెత్త కాదు.. చెత్తను రెడ్యూస్ చేయండి.. అంటూ మున్సిపల్ వాహనాలలో ప్రజలకు తెలిసేలా చెప్పడంతో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అది గమనించి చెత్త నుండి వస్తువులను తయారు చేసి అందరిని ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో గురువారం మునిసిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు చెత్త నుండి వస్తువులను తయారు చేసి అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ చెత్తను ప్రజలు ఆరుబయట వేయకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, కానీ నేడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చెత్తను ఏ విధంగా వాడుకోవచ్చో చేసి చూపించారన్నారు. మార్పు మన నుండి మొదలు కావాలని, ఆ మార్పు అభివృద్ధి ముందుడుగు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సుమారు 45 మంది విద్యార్థులు చెత్తతో వస్తువులను తయారు చేయగా మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులలో ముగ్గురికి బ్యాగులు బహూకరించగా, మిగిలిన వారికి పెన్నులను బహుకరించారు. ఈ మార్పు మనందరిలో రావాలని, చెత్తను రెడ్యూస్ , రియూజ్ , రీసైకిల్, చేయవచ్చని ఆయన సందర్భంగా తెలిపారు. పట్టణంలోని ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఇంటికి వచ్చే వాహనాలకు అందించాలని తెలిపడం జరిగింది. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పాత వ్యవసాయ మార్కెట్ సమీపంలో చెత్తను రోడ్లపై వేసిన ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేసి అక్కడ గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ గా ఏర్పాటు చేసి ముగ్గులు వేసి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, శ్రీకాంత్ , శ్రీనివాస్, బాయ్స్ హైస్కూల్ హెడ్ మాస్టర్ సదానందం, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



# స్వర్గీయ రాపర్తి చిన్న మల్సూర్ గౌడ్ కు నివాళులర్పించిన జర్నలిస్టులు

ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 26)సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డ కు చెందిన ప్రముఖులు రాపర్తి చిన్న మల్సూర్ గౌడ్ జూన్ 15వ తేదీన మరణించారు. జూన్ 26 గురువారం దశదినకర్మ, ఇష్టబంతి పిల్లలమర్రి రోడ్డు ఎస్ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సందర్భంగా స్వర్గీయ రాపర్తి చిన్న మల్సూర్ గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించి చిన్న మల్సూర్ గౌడ్ కుమారులు, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, రాపర్తి రమేష్ గౌడ్, రాపర్తి మహేష్ గౌడ్ లతోపాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జర్నలిస్టులు డాక్టర్ కృష్ణ బంటు, ఉయ్యాల నర్సయ్య గౌడ్, తండు వెంకన్న, దుర్గం బాలు తదితరులు.



## మోడల్ స్కూల్ ను తనిఖీ చేసిన ఆర్డీవో శేఖర్ రెడ్డి

### వ్యవసాయం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారంలోని మోడల్ స్కూల్ ను చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆర్డీవో ప్రిన్సిపల్ అజారయ్య ను స్టాఫ్ సిబ్బంది వారి బోధన విధానం , హాజరు రిజిస్టర్,, పలు విషయాలపై చర్చించారు, మధ్యాహ్న భోజనం పరిశీలించి, మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యత గల భోజనాన్ని అందించాలని సూచించారు, అనంతరం హాస్టల్ ను, హాస్టల్లో ఉన్న బాలికలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, హాస్టల్లో ,క్లాస్ రూమ్ లో డైనింగ్ హాల్లో, పరిసరాలు,పరిశుభ్రతగా ఉండాలని తెలిపారు, హాస్టల్లో ఉన్న విద్యార్థుల పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు, వార్డెన్, వాచ్ మెన్ లు ఎప్పుడైన అందుబాటులో ఉండాలని ,నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు ఉంటాయి హెచ్చరించారు,ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ గురునాధరావు, ప్రిన్సిపల్ హాజరయ్య,,విశ్రాంతి ఉద్యోగి కానుగుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఎమర్జెన్సీలో ప్రజలు స్వేచ్ఛ,మానవ హక్కులు కోల్పోయారు.

## ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి, కోటేశ్వరరావు



ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 26)సూర్యాపేట:1975 జూన్ 25 న అర్ధ రాత్రి ప్రధాన మంత్రి ఇందిరమ్మ నాడు ఏకీకృత నియంతృత్వ ఆధిపత్య రాజ్యాధికార స్థిరీకరణ కోసం ఎమర్జెన్సీ ను ప్రకటించి దేశంలో 24 నెలలు ప్రజల స్వేచ్ఛ,మానవ హక్కుల ను హరించి ,అనేక మంది ప్రతిపక్ష నాయకులను జైళ్లలో నిర్బంధించి ,ఊచకోత కోశారని ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.కోటేశ్వరరావు అన్నారు.ఇందిరమ్మ ఎమర్జెన్సీ కి 50 ఏళ్లు నిండిన సందర్భంగా సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద నల్ల క్లాత్ లను ప్రదర్శిస్తూ నిరసన ను సిపిఐ(ఎమ్.ఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.ఈ సందరబంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై,ప్రజాస్వామ్యం పై ఇందిరమ్మ ఎమర్జెన్సీ పేరుతో మొట్ట మొదటి దాడి కొనసాగించి ప్రపంచ ప్రజల ముందు కాంగ్రెస్ నరహంతక పరిపాలన బహిర్గతం అయిందని అన్నారు.దేశంలో తమ కాంగ్రెస్ పార్టీకి మరో ప్రతిపక్ష పార్టీ పోటీ లేకుండా ఉండాలని ఆధిపత్య రాజ్యాధికార స్థిరీకరణ కోసం, రాయబారోలీ లో ఇందిరమ్మ పార్లమెంట్ సభ్యత్వం ను అలహాబాద్ హైకోర్టు రద్దు చేస్తూ తీర్పునివ్వడంతో అసహనానికి గురైందని,ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఏర్పడడంతో దీనితో ఎమర్జెన్సీ ప్రకటించి దేశం అల్ల కల్లోలం అయిందని అన్నారు.నాడు ఇందిరమ్మ పాలనలో ప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగితే నేడు మోడీ ఆ ప్రకటిత ఎమర్జెన్సీ ను కొనసాగిస్తూ ప్రజాస్వామ్యం ను విచ్ఛిన్నం చేస్తూ మానవ నరమేధాన్ని కొనసాగిస్తున్నారని దీనితో దేశ ప్రజలు ప్రమాదకర ,ఫాసిస్టు విధానాలను, పరిస్థితులను ఎదుర్కొంటున్నారని అన్నారు.అటవీ సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టుటకు ఆదివాసులను,మావోయిస్టులను ఆపరేషన్ కగార్ పేరుతో అత్యంత క్రూరంగా అణచివేస్తున్నారని అన్నారు.ఇప్పటికే దేశంలో 541 మంది పైగా హత్య కాండను కొనసాగించారని అన్నారు.రాజ్యాంగ బద్ద హక్కులను,చట్టాలను అమలు చేయకుండా ఫాసిస్టు పరిపాలనను కొనసాగిస్తున్నారని అన్నారు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు బిక్షపతి, సిపిఐ (ఎం. ఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోటు లక్ష్మయ్య, బొడ్డు శంకర్, ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు,పార్టీ అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జిల్ల ఉదయగిరి, కంచనపల్లి సైదులు, పోలేబోయిన కిరణ్,పెద్దింటి రంగారెడ్డి,కాకి మోహన్ రెడ్డి,అలుగుబెల్లి వెంకటరెడ్డి,వి. నరసింహారావు, పిడి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, పివైఎల్ నాయకులు బండి రవి, ప్రజా సంఘాల నాయకులు దాసరి శ్రీను, జిలేరు, మైబెల్లి, శీను, తదితరులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా గుర్రంపోడులో ర్యాలీ.

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడుఅంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం గుర్రంపోడు మండల కేంద్రంలో ఎస్సై పసుపులేటి మధు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మధు మాట్లాడుతూ.. విద్యార్థులు యువకులు గంజాయి,డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాటి వల్ల జరిగే అనర్థాలను గురించి ప్రజలకు వివరించారు. అనంతరం మాదకద్రవ్యాల నివారణ గురించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నోముల యాదగిరి,జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో యువకుడు మృతి



ప్రజా గొంతుక న్యూస్/ ఇల్లంతకుంట ప్రతినిధి/ రాజు యాదవ్ ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన గుత్తికొండ అఖిలేష్, తండ్రి గుత్తికొండ రాజయ్య 22స,, బీటెక్ పూర్తి చేసి ప్రస్తుతం ఇంట్లోనే ఉంటున్నాడు. తన తల్లితండ్రుల వివరాల ప్రకారం తమ కొడుకు కాలేజ్ కి సరిగా వెళ్లకుండా జల్సాలకు అలువాటుపడి గతం లో తన స్నేహితుల దగ్గర ఇష్టం వచ్చినట్లు డబ్బులు తీసుకున్నాడు. డబ్బులు తన తల్లితండ్రులే తీర్చినారు. కాగా మళ్లీ వారి మాట వినకుండా అలాగే స్నేహితుల దగ్గర డబ్బులు తీసుకోవడం, లోన్ ఆప్స్ లో కూడా డబ్బులు తీసుకున్నాడు. ఆ డబ్బులు తిరిగి చెల్లించడానికి మార్గం లేక ఇంట్లో వారిని డబ్బులు అడగలేక తీవ్ర ఒత్తిడి కి గురై తేది 26-06-2025 ఉదయం 5:00 గంటలకి ఇంట్లోని దూలానికి చీరతో ఉరివేసుకొని మరణించినాడు అని తన తండ్రి గుత్తికొండ రాజయ్య ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది.

## లా సెట్ లో ఉత్తమ ర్యాంకర్లకు ఘన సన్మానం

### శాలువాతో సన్మానించిన టిపిటిఎల్ఏ ప్రెసిడెంట్...



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్జమ్మికుంట బుధవారం ప్రకటించిన టీజీ లా సెట్ - 2025 ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంట్రన్స్ ఫలితాలలో జమ్మికుంట ప్రాంతానికి చెందిన గార్డియన్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకుష్, స్రవంతి కాలేజ్ లెక్చరర్ అన్నేబోయిన రాజేందర్ లు ఉత్తమ ర్యాంక్ లు సాధించినందుకు గాను గురువారం టిపిటిఎల్ఏ ప్రెసిడెంట్ ఎంఏ రహమాన్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రహమాన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉత్తమ లాయర్లుగా ఎదిగి పేద మధ్యతరగతి ప్రజలకి సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, మమత, శ్రీవాణి, శ్రీలత, రేణుక, అనూష, మాలతి పాల్గొన్నారు.



## శ్రీ గురు పీఠంలో అన్నదాన కార్యక్రమం.

### నిర్వహించిన చండి వాస్తవ్యులు పుల్లగుర్ల అంజిరెడ్డి దంపతులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 26: మెదక్ జిల్లా. శివంపేట మండలం గూడూరు గ్రామంలో నూతనంగా నిర్వహించిన శ్రీ గురు పీఠం దేవాలయంలో శ్రీ దత్తాత్రేయ శ్రీ సాయిబాబా దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన చండి వాస్తవ్యులు పుల్లగుర్ల అంజిరెడ్డి ప్రమీల దంపతులు మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, ముఖ్యఅతిథిగా హాజరై దత్తాత్రేయ, సాయిబాబా మూర్తులను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.ఆలయ ట్రస్ట్ సభ్యులు రాజ్యం బిక్షపతి యాదవ్, జిన్నారం స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, ఆధ్వర్యంలో అంజిరెడ్డి దంపతులను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకాంచి సుదర్శన్ గౌడ్, శివంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, కొడకాంచి శ్రీనివాస్ గౌడ్,కొడకంచి రవీందర్ గౌడ్, బాసంపల్లి పోచ గౌడ్, కొంతన్ పల్లి సత్యనారాయణ గౌడ్,మియ్యాడి వెంకటేష్, బల్కంపేట భాస్కర్, గూడూరు గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యల పాల్గొన్నారు.

## స్వచ్ఛతలో భాగంగా గుంతల పూడ్చివేత

### -కొనసాగుతున్న 100 రోజుల కార్యాచరణ

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల 100 కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున కోరుట్ల పట్టణంలో పలు వార్డులలో రోడ్డులో ఉన్న గుంతలను భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చివేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 100రోజుల కార్యక్రమ కార్యచరణలో భాగంగా మున్సిపల్ ఆధ్వ ర్యంలో పట్టణంలో స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు.ట్యాంక్ వాటర్ శాంపిల్ ను సేకరించి క్లోరినేషన్ టెస్ట్ చేయడం జరిగిందనీ అనంతరం పలువార్డులలో డ్రైనేజీలోని చెత్తను తొలగించి శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, పర్యావరణ అధికారి మహేష్, మెప్మా సిబ్బంది మరియు జవాన్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.



